ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 28, నవంబర్ 2024 16 పేజీలు





## నేత్రపర్వంగా గోదావరి
# నదీ హారతి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : కార్తీక ద్వాదశిని పురస్కరించుకుని బుధవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి నదీ హారతిని శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవస్థాన యంత్రాంగం వేదపండితుల వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాల నడుమ దేవస్థానం నుంచి చప్టా దిగువ మీదుగా గోదావరి ఒడ్డుకు చేరుకున్నారు.

2వ పేజీలో...

## ఆ రిజిస్ట్రేషన్‌లకు ముత్తాతలు..
# దిగిరావాలి

అశ్వారావుపేట-ప్రభాతవార్త : ఆ పెద్దలు అసువులుబాసి బహుశా శతవసంతాలైనా అయిండొచ్చు. ఖచ్చితమైన తేదీలు చెప్పే మనుషులూ లేరు. కానీ ఈ కీర్తిశేషులకు సంబంధించిన వ్యవసాయ భూములను ఎవరో అజ్ఞాతవ్యక్తులు తెగనమ్మేసిన వ్యవహారం ఇప్పుడు ఇక్కడ హాట్‌టాపిక్. ఓ ప్రతిష్ఠాకర కుటుంబానికి చెందిన వారెవరో రైతుల్ని నమ్మించిఉండొచ్చనే ఊహాగానాలు సాగుతున్నాయి. కేవలం ఈ విశ్వాసపు పునాదులమీదనే.. సదరు బాధిత రైతులు తమకు రెవెన్యూ రికార్డు లేకున్నా "సాదా బైనామాద్వారా" కొనుగోలు చేశారనేది నిర్వివాదాంశం. అంతే కాదు భవిష్యత్తులో ఏదో నాడు ఆ కీలక వ్యక్తి చక్రం తిప్పి తమ చేతుల్లో పట్టాదారు పాస్‌పుస్తకాలు పెట్టించకపోతారా అనేది కూడా ఉండిఉండవచ్చు. లేకపోతే వాళ్ళెందుకు కొంటారు..కొనరు కదా. ఆ సాదా బైనామాల్లో విక్రయదారులెవరనేది మాత్రం మనం చెప్పడం కష్టం. మొత్తానికీ అమ్మకాలు అయ్యాయనేది మాత్రం "ధరణి" చెబుతున్న సాక్ష్యం. ఆ సర్వే నెంబర్లలో "సాదాబైనామా కేసులు పెండింగ్" అనే "స్వర్ణాక్షర వాక్యాలు" తాటికాయంత రికార్డయి ఉన్నాయి.

- కీర్తిశేషుల ఖాతాల్లో నేటికీ సాదాబైనామా కేసులు
- రైతులకీభూములు అమ్మిందెవరు
- దశాబ్దాల తరబడి హక్కులు లేక రైతుల విలవిల
- రూ.కోట్ల విలువైన ఆస్తులకు ఆర్ఓఆర్‌లు లేవు
- పాత సెంటర్‌లో వెంచర్ సంగతేంది
- అది బతికున్నవాళ్ళే చేశారా
- మాజీ ఆర్‌డిఓ రెండు నాల్కల ధోరణి
- లోతుల్లోకి వెళ్ళిచూస్తే అంతా మాయేనా




16 లో..

## వృద్ధ దంపతుల..
# దారుణ హత్య

- అద్దె ఇంటి కోసం వచ్చి కిరాతకానికి పాల్పడిన గుర్తుతెలియని అగంతకులు
- తీవ్ర సంచలనంగా మారిన దంపతుల హత్యోదంతం
- ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు

2వ పేజీలో...

నేలకొండపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త



## నేల రాలిన..
# అరుణ తార

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి

- పలువురు ప్రముఖుల నివాళి
- రేపు అంత్యక్రియలు

ఖమ్మం నవంబర్ 27,ప్రభాత వార్త : సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం



2వ పేజీలో...




## వేధింపులే..
# కారణం

- ఆత్మహత్య చేసుకున్న 'పులిపాటి' అధ్యాపకుడు
- ప్రిన్సిపాల్ సహా మరో ఇద్దరు సిబ్బందిపై ఫిర్యాదు
- టూటౌన్‌లో కేసు నమోదు
- న్యాయం చేయాలని మృతుడి భార్య వేడుకోలు...
- న్యాయం జరగకపోతే కుటుంబ సభ్యులంతా ధర్నా చేస్తాం

కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త: "ఒకటి కాదు రెండు కాదు... పదహారు సంవత్సరాల అనుభవం అతనికి... అధ్యాపక వృత్తిలో ఉంటూ విద్యార్థుల భవిష్యత్తుకు కావాల్సిన సలహాలు, సూచనలు, కోర్సు పూర్తి చేసుకున్న తర్వాత ఎక్కడ మంచి ఉపాధి అవకాశాలు దొరుకుతాయనే విషయాలను చెప్తూ అందరితో స్నేహపూర్వకంగా ఉండే అధ్యాపకుడు... ఆ కాలేజీలో ఎవరిని అడిగితే వెంటనే వినిపించే పేరు మాత్రం... శ్రీనివాస్ సార్... అంటూ ప్రతీ స్టూడెంట్ చెప్తారు.. అంతటి మంచిపేరు తెచ్చుకున్న అధ్యాపకుడు ఆత్మహత్య చేసుకున్నాడు.. వేదింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు... ఐదు రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడి ఓడిపోయాడు...

2లో...

# ఆఫీసర్స్ బీ అలర్ట్...!



కొత్తగూడెం జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం

2వ పేజీలో...

# వేధింపులే కారణం..

**(మొదటి పేజీ తరువాయి..)**

విధి వక్రించడంతో అధ్యాపకుడు మృత్యుఒడికి చేరుకున్నాడు. అయితే కాలేజీ ప్రిన్సిపాల్ సహా మరో ఇద్దరు సిబ్బంది వేధింపుల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు, విద్యార్థులు ఆరోపిస్తున్నారు..." అధ్యాపకుడు లక్కినేని శ్రీనివాస్ ఆత్మహత్యకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

రామవరం ఎస్‌సీబీ నగర్‌లో నివాసం ఉంటున్న లక్కినేని శ్రీనివాస్ (47) కొత్తగూడెం పులిపాటి ప్రసాద్ పారామెడికల్ కాలేజీలో గత 16 సంవత్సరాలుగా అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. భార్య లక్కినేని అనురాధతో పాటు 17 సంవత్సరాల కుమారుడు, పది సంవత్సరాల కుమార్తె ఉన్నారు. అయితే గత ఏడాది కాలంగా కాలేజీ ప్రిన్సిపాల్ మాధవి, పీఆర్‌వో పుల్లారావు, ఆఫీస్ స్టాఫ్ ప్రశాంత్‌ల వేధింపులు ఎక్కువయ్యాయి. ఏడాది నుంచి టార్చర్ చేస్తున్నారు. వారి అక్రమాలకు అడ్డుపడుతున్నాడని అక్కసుతో ఇలా చేశారంటూ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులతో మంచిగా ఉంటున్నాడని, వారికి మద్దతిస్తున్నాడని కక్ష సాధింపు చర్యలు చేపట్టారు. తన తప్పేమి లేకపోయినా కానీ ప్రతి విషయంలో అడ్డుపడుతున్నాడని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 16 సంవత్సరాల నుంచి కాలేజీని నమ్ముకొని ఉన్న ఆయనకు అన్యాయం చేశారని, ప్రతీ విషయంలో కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్ ఇబ్బందులకు గురి చేయడంతో ఈ నెల 20వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. ఐదు రోజులు ఖమ్మం కిమ్స్‌లో చికిత్స పొందుతూ ఈ నెల 24వ తేదీన మృతి చెందారు. ఈ విషయంపై బుధవారం 'వార్త ప్రతినిధి' కాలేజీకి వెళ్లి విచారించగా.. అక్కడ ప్రిన్సిపాల్, సదరు పీఆర్‌వో, మరో స్టాఫ్ ఎవరూ లేరు. అందరూ లీవ్‌లో ఉన్నారని, వారం రోజుల వరకు రావని అక్కడున్న సిబ్బంది చెప్పడం పలు విమర్శలకు తావిస్తోంది. అయితే గతంలో వీరి వేధింపులు తాళలేక రిజైన్ చేసి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయమై టూటౌన్ పోలీసులను సంప్రదించగా... బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం, పూర్తి విచారణ చేసిన తర్వాత యాక్షన్ తీసుకుంటామన్నారు.

**– టార్చర్ తట్టుకోలేకనే ఆత్మహత్యకు పాల్పడ్డారు : లక్కినేని అనురాధ. మృతుడి భార్య**

కొత్తగూడెం పులిపాటి ప్రసాద్ పారామెడికల్ కాలేజీలో టార్చర్ భరించలేకనే నా భర్త శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఏడాది నుంచి నెలనెలా జీతాలు ఇవ్వకుండా, రెండు మూడు నెలలు హోల్డ్‌లో పెట్టడం, జీతం డబ్బులు అడిగితే నువ్వు వేరే డబ్బులు వాడుకున్నావని నెపం మోపి నా భర్తను ఇబ్బందులకు గురి చేశారు. మంచి సీనియర్ లెక్చరర్ నా భర్త. అయితే అతనిపై తప్పుడు ఆరోపణలు చేసి వేధించారు. ఈ వేధింపులు తట్టుకోలేకనే నా భర్త బుధవారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. కొత్తగూడెం తీసుకెళ్లాం. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కిమ్స్‌కి తరలించాం. ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందారు. నా భర్త మృతి వార్త తెలిసినా కానీ ప్రిన్సిపాల్ పరామర్శించడానికి రాలేదు. నా భర్తకు ఇంకా రెండు నెలల జీతం ఇవ్వాలి. మాకు న్యాయం జరగకపోతే కుటుంబ సభ్యులమంతా ధర్నా చేస్తాం. వారికి ఖచ్చితంగా శిక్షపడాలి.

**– మా సార్ మంచివారు: స్టూడెంట్స్ వాయిస్...**

శ్రీనివాస్ సార్ మంచివారే. మాకు మంచి మంచి విషయాలు, భవిష్యత్తులో ఎలా ఉండాలో చెప్పేవారు. మా అందరికీ ఆదర్శం ఆయనే. కానీ ఆయన సడన్‌గా సూసైడ్ చేసుకోవడం మాకు చాలా బాదేసింది. ఆయన మరణించారని తెలుసుకోగానే చాలా మంది స్టూడెంట్స్ వెళ్లి నివాళులిర్పించాం. అయితే మా కాలేజీలో పీఆర్‌వో, మరో స్టాఫ్ ఇద్దరూ నవ్వుకుంటూ అక్కడికి వచ్చారు. ప్రిన్సిపాల్ అసలు రాలేదు. కాలేజీలో చాలా వరకు అక్రమాలకు పాల్పడేది పీఆర్‌వోతో పాటు మరో స్టాఫ్. కానీ డబ్బులన్నీ వాళ్లు వాడుకొని మా సార్‌పైన నెట్టారు. అడ్మీషన్లు అన్ని శ్రీనివాస్ సార్ చేస్తే ఆ కమీషన్ మొత్తం వీళ్లు వాడుకున్నారు. జీతాలు ఇవ్వకుండా మరింత ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడున్న స్టాఫ్ కూడా వీరి అరాచకాలు తట్టుకోలేక మానేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# నేలరాలిన.. అరుణ తార

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉదయం లకారం ట్యాంక్ బండ్ వద్ద వాకింగ్ చేస్తుండగా ఆకస్మాత్తుగా ఆయనకు గుండెపోటు వచ్చింది. ఇది గమనించరా సహచరులు వెంటనే ఆస్పత్రికి తరలించిన ఫలితం దక్కలేదు. వైద్యులు ఆయనను పరీక్షించగా మార్గ మధ్యలోనే తుది శ్వాస విడిచినట్లు వైద్యులు వెల్లడించారు.విద్యార్థి దశ నుంచే ఉద్యమంలోకి..!!సిపిఐ పార్టీ బలోపేతానికి ఆయన విద్యార్థి దశ నుంచే చురుకైన పాత్ర పోషించి అందరిా చేత శభాష్ అనిపించుకున్నారు. విద్యార్థి దశ నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శి స్థాయికి చేరుకున్నారు. అందరితో కల్పిడిగా ఉండే పోటు ప్రసాద్ ఇక లేరన్న విషయాన్ని జీర్ణించుకోలేని పరిస్థితి ఏర్పడింది. పోటు ప్రసాద్ ఉద్యమాన్ని ప్రాణంగా భావించి ఎండనక వాననక ఎన్ని కష్టాలు ఎదురైన మొక్కవోని దీక్షతో పార్టీ శ్రేయస్ కోసం నిరంతరం శ్రమించారు. అటువంటి మహనీయుడు ఆకస్మిక మృతి చెందడం ఆ పార్టీకి తీరని లోటుగా మారింది. పలువురు ప్రముఖుల నివాళులు ..!!సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పలువురు ప్రముఖులు నగరవాసులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. భౌతికయాన్ని సందర్శించి కన్నీటి పర్వతమయ్యారు. పోటు ప్రసాద్ బంధువులను పరామర్శించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్యేలు చాడ వెంకటరెడ్డి, బానోత్ పద్మావతి, పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ నేతలు భాగం హేమంతరావు, షబ్బీర్, జానీ మియా, పలువురు ప్రముఖులు, జర్నలిస్టులు, పలు కార్మిక సంఘాల నాయకులు, విద్యార్థి ఉద్యోగ ఉపాధ్యాయ ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యం పలువురు కార్యకర్తలు పోటు ప్రసాద్ భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. పోటు ప్రసాద్ కుమారుడు విదేశాల్లో ఉండటంతో అతను ఖమ్మం వచ్చేవరకు వేచి ఉంచి రేపు సిపిఐ పార్టీ కార్యాలయం నుంచి అంతిమయాత్రగా కొనసాగనుంది. పోటు ప్రసాద్ మృతితో సిపిఐ పార్టీ శ్రేణులు శోకసముద్రంలో మునిగారు. ఆయన కుటుంబ సభ్యులను పలువురు ఓదార్చారు.

# ఆఫీసర్స్ బీ అలర్ట్...!

**- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు**

**- కొత్తగూడెం జిల్లా అధికారులకు మంత్రి పొంగులేటి స్వీట్ వార్నింగ్ ...!**

**- పలు శాఖల అధికారుల పనితీరు పై ఫిర్యాదులొస్తున్నాయ్**

**- పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరిక**

**- సీఎస్ఆర్ నిధులు నిర్వీర్యం కాకుండా సీపీవో బాధ్యతయుతంగా వ్యవహరించాలి**

**- పంచాయతీ సెక్రటరీలపై డీపీవో, ఎమ్మార్వోలపై ఆర్డీవో పర్యవేక్షణ తప్పనిసరి**

**- కొత్తగూడెం జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం**

**కొత్తగూడెం, నవంబర్ 27 – ప్రభాతవార్త:**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొత్తగూడెం జిల్లా అధికారులపై ఫైర్ అయ్యారు. కొత్తగూడెం జిల్లా పర్యటనకు బుధవారం వచ్చిన ఆయన అప్పటికప్పుడు పలు శాఖల అధికారులతో చుంచుపల్లిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై వేటు తప్పదని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడంలో, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలుంటాయన్నారు. పలు శాఖల అధికారులపై ఫిర్యాదులొస్తున్నాయని, అవి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... సీఎస్ఆర్ ద్వారా వచ్చే నిధులు నిర్వీర్యం అవుతున్నట్లు తన దృష్టికి వచ్చింద వాటిని మంచి పనులకు వినియోగించాలని లేకపోతే శాఖపరమైన చర్యలుంటాయని సీపీవోను హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో జరిగే రోడ్డు అభివృద్ధి పనులకు అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులను అలస్యం లేకుండా పొంది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈఈలకు సూచించారు. గ్రామాల్లో పనిచేసే పంచాయతీ సెక్రటరీలు నివాసం ఓ చోట విధులు మరో చోట నిర్వహిస్తుండటంతో ఆయా గ్రామాల్లో వారికి పట్టు ఉండటం లేదని వెంటనే ఆయా గ్రామాల సెక్రటరీలు వారు పనిచేస్తున్న గ్రామాలకు నివాసం మారాలని సూచించారు. వారిపై డీపీవో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో వీధిలైట్లు, మంచినీరు ఇతరత్రా సమస్యలేవీ లేకుండా చూడాలన్నారు. అలాగే జిల్లాలోని పలు మండలాల్లో ఎమ్మార్వోలపై వరుస ఫిర్యాదులందుతున్నాయని తెలిపారు. ఎమ్మార్వోలను పర్యవేక్షించే బాధ్యత ఆర్ డీ వో లదేనని సూచించారు. వారి పనితీరు ఎప్పటికప్పుడు తనకు అప్ డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. వాటి ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో మెరుగైన పనితీరు కోసం ఒక్కొకటే రూ.50లక్షల ఆ పై టెండర్లు ఇవ్వాలన్నారు. తద్వారా అతని పై ఒత్తిడి పెంచి పనిని త్వరగా పూర్తి చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆర్ డ బ్ల్యూఎస్ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఆకస్మిక తనిఖీ చేస్తానని నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గమనిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వరిపాలన సజావుగా సాగేందుకు లోకల్ బాడీస్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని విధులు నిర్వర్తించాలన్నారు.

# నేత్రపర్వంగా గోదావరి నదీ హారతి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా నదీ ఒడ్డున విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, పాదుకార్చన, కార్తీక మాస విశిష్ట వివరణ, గోదావరి నది అర్చన, గోదావరి నది హారతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్తీక మాస విశిష్టతను ఎస్‌టీజీ కృష్ణమాచార్యులు వివరించారు. ప్రధానార్చకుల ప్రత్యేక మంత్రోచ్ఛరణాల నడుమ అర్చకస్వాముల బృందం గోదావరమ్మకు నదీ హారతిని ఇచ్చారు. ఇది చూసిన భక్తజనం తన్మయత్వంతో పులకరించిపోయారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో వైభవంగా నిర్వహించారు. క్రతువును ప్రధానార్చకులు విజయరాఘవన్, ఉపప్రధానార్చకులు రామానుజాచార్యులు, ముఖ్య అర్చకులు కోటి విష్ణువర్ధనాచార్యులు, అర్చకులు అమరవాది కృష్ణమాచార్యులు జరవగా, సహాయ కార్యనిర్వాహణాధికారులు భవాని రామకృష్ణ, శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాసరావు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతుల దారుణ హత్య





**నేలకొండపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త**

ఇల్లు అద్దె కోసం వచ్చి వృద్ధ దంపతులను అత్యంత దారుణంగా హత్యచేసిన ఘటన బుధవారం కొత్త కొత్తూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలంలోని కొత్తకొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల యర్ర వెంకటరమణ (60), యర్ర కృష్ణకుమారి (58) అనే దంపతులు గత కొన్నేళ్ళుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని వారు చెప్పారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారికి వివాహం కూడా అయ్యింది. కుమారుడు హైదరాబాద్ లోను, కుమార్తె ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోని ఎన్‌టీఆర్ కృష్ణా జిల్లా లోగల జగ్గయ్యపేట నందు నివసిస్తున్నారు. కాగా, గత పదిహేను రోజుల క్రితం ఇద్దరు గుర్తు తెలియని మహిళలు ఇల్లు అద్దెకు కావాలని కొత్తకొత్తూరు గ్రామంలోని యర్ర వెంకటరమణ నివాసంకు వచ్చి మాట్లాడి వెళ్ళారని వారు చెప్పారు. ఆతర్వాత గత మూడు రోజుల క్రితం సదరు ఇరువురు మహిళలు యర్ర వెంకటరమణ వద్దకు వచ్చి మేము సామానులు తెచ్చుకోలేదు, ఈరోజు ఇక్కడే ఉండి తెల్లారి వెళ్ళి పోయి సామానులు తెచ్చుకుంటామని అర్ధరాత్రి ఆ ఇంట్లోనే గడిపారని తెలిసింది. అయితే, గత మంగళవారం రాత్రి సుమారు ఏడు, ఎనిమిది గంటల సమయంలో ఆ ఇద్దరు మహిళలు మరలా యర్ర వెంకటరమణ ఇంటికి వచ్చినట్లు పోలీసులు చెప్పారు. కాగా, బుధవారం ఉదయం అదే ఇంటిలోని మరొక పోర్షన్‌లో అద్దెకుంటున్న వారు ఇంటి యజమాని యర్ర వెంకటరమణ ఎంతకి బయటకు రాకపోవడంతో వెళ్ళి చూడగా ఇంటికి తాళ్ళం వేసి ఉండటమే కాక ఇంటి చుట్టూ ఘాటైన ఎండుకారం చల్లి ఉండటంతో ఆందోళన చెందిన వారు భయంతో ఇంటి యజమాని పిల్లలకు సమాచారం ఇచ్చారు. దీంతో కొంత సేపటికి ఈ సమాచారం తెలుసుకున్న ఇంటి యజమాని యర్ర వెంకటరమణ తమ్ముడు రమేష్ వచ్చి పరిస్థితిని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీ తో నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ తన పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలంకు వచ్చి పరిశీలించి చూశారు. ఇంటి యజమాని యర్ర వెంకటరమణ, భార్య కృష్ణకుమారి దంపతులు ఇరువురు అనుమానాస్పద స్థితిలో హత్యగావించి ఉండటంతో పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం తెలిపారు. దీంతో ఖమ్మం నుంచి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్స్ బృందాలు సంఘటనా స్థలంకు చేరుకుని విచారణ ప్రారంభించాయి. ఇంటి యజమాని యర్ర వెంకటరమణ తన గదిలోని బెడ్‌కు బీరువాకు మధ్యలో నోటి నుంచి రక్తం కారి విగత జీవుడై మృతిచెంది ఉన్నాడు. భార్య కృష్ణకుమారి నడి ఇంట్లో శవమై కన్పించింది. ఇంట్లో బీరువాలు అన్ని పగుల గొట్టి సామానులు అన్ని చిందర వందరగా పడి ఉన్నాయి. ఇంట్లోని నగదు, బంగారం నగలు కోసమే ఈ ధారణ హత్యలు జరిగాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంట్లోని బెడ్ పైన మృతుల శరీరాల పైన ఘాటైన ఎండుకారం చల్లి ఉండటం గమనార్హం. డాగ్ స్క్వాడ్, క్లూటీమ్స్ బృందాలుగా విడిపోయి ధర్యాప్తు చేపట్టాయి. ఇల్లు అద్దెకు కోసం వచ్చిన సదరు ఇద్దరు గుర్తుతెలియని మహిళలు ఈధారుణానికి పాల్పడి ఉంటారని సంఘటనా స్థలంను సందర్శించిన ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి స్థానిక విలేకరులకు చెప్పారు. ఈ దంపతుల ధారుణ హత్య పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సిఐ టి.సంజీవ, నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐకెపి అధికారి అండతో "దళారి ముఠా దందా"

## - చైర్మన్ పట్టుకున్న లారీలో "ధాన్యం మాయం" -తూతూ మంత్రంగా విచారించిన ఏపీ డి




**సత్తుపల్లి నవంబర్ 27 ప్రభాత వార్త**

కష్టపడి పంటలు పండించే రైతన్నకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేద్దామని ఎంత ప్రయత్నించినా ఏదో రూపంలో రైతులకి అన్యాయం జరుగుతూనే ఉంది ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఐకేపీ అధికారి అండదండలతో దళారి ముఠా ప్రవేశించి రైతుల దగ్గర అతి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి తిరిగి ఇదే ధాన్యాన్ని బినామీ రైతులు పేరుతో కొనుగోలు కేంద్రాలకు విక్రయించి దళారి ముఠా దర్జాగా సొమ్ము చేసుకుంటున్నారు సాక్షాత్తు మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కిదళారి ముఠా దాన్యం లోడు లారీ పట్టుబడింది ఈ లారీలో ఉన్న 400 బస్తాల ధాన్యం దళారి ముఠా తిరిగి కేంద్రానికి అమ్మటానికి తరలిస్తున్నట్లు రైతుల నుండి చైర్మన్ కు ఫిర్యాదు రావడంతో చైర్మన్ కు ఈ లోడ్ తో లారీ చిక్కింది రైతులు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని దళారీ ముఠా యార్డులో ఉన్న ధాన్యాన్ని బస్తా రూ 1600 రూపాయలకు కొనుగోలు చేసి తిరిగి ఇట్టి ధాన్యాన్ని బినామీ రైతులు పేరుతో కేంద్రాలకు అమ్మి గత కొంతకాలం నుండి సొమ్ము చేసుకుంటున్న దళారి ముఠా పై రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు గతంలో రైతులు ధాన్యాన్ని పొలాల వద్ద ఇంటి వద్ద దళారీలు వెళ్లి కాటా వేసి కొనుగోలు చేసేవారు ఇప్పుడు దళారీ ముఠా కొత్త పందాకు తెరలేపింది కేంద్రాల్లోని ఐకెపి అధికారి అండదండలతో యాడ్ లోకి వచ్చినటువంటి ధాన్యాన్ని తక్కువ రేటు కొనుగోలు చేసి బినామీ రైతులు పేరుతో ఇదే ధాన్యాన్ని ప్రభుత్వ కేంద్రాల్లోకి ఐకెపి అధికారి అండదండలతోదళారీ ముఠా అమ్మి ప్రభుత్వం కింటాకు ఇచ్చేరు 500 రూపాయలు బోనస్ తోపాటు బస్తాకు 1200 రూపాయలు లాభం పొందుతున్నట్లు రైతుల నుండి ప్రచారం జరుగుతుంది ఇంత జరుగుతున్న నివారించాల్సిన అధికారులు దళారీలకు పూర్తిస్థాయిలో అండదండలో ఉండటం మూలంగా మూడు పువ్వులు ఆరు కాయలు లాగా దళారీ ముఠా వ్యాపారం కొనసాగుతుంది ఏం సూర్ మండలం భీమవరం ఐకెపి కేంద్రంలో జోరుగా జరుగుతున్న దళారులు దందాను అరికట్టాల్సిన సిబ్బంది వారికే వత్తాసు పలుకుతూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపణలువస్తున్నాయి దళారులు కి ధాన్యం విక్రయించటమే కాకుండా ప్రభుత్వ గన్ని బ్యాగులు కూడా సరఫరా చేస్తున్నార అంటే ఈ కేంద్రంలో దళారి వ్యాపారం ఎంత విచిత్రంగా జరుగుతుందో ఇట్టే అర్థం అవుతుంది ఈ కేంద్రంలో జరుగుతున్న అక్రమాలను కొందరు రైతులు ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు దృష్టికి తీసుకెళ్లగా ఈ కొనుగోలు కేంద్రం సమీపంలో ప్రభుత్వ గని బ్యాగులతో నిండిన లోడ్ లారీని చైర్మన్ ఆపి ఏమి అనుమతులు లేకపోయేసరికి ఎంసూరు ఏపీఎం శ్రీనివాస్ కి లారీని అందులో ఉన్న 400 బస్తాల ధాన్యాన్ని స్వాధీనం చేశారు లారీ ఉంది ధాన్యం మాయం ! మండలంలోని భీమవరం ఐకెపి కేంద్రంలో ఐకెపి అధికారి అండదండలతోధాన్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న దళారీ ముఠాలోడ్ చేసిన లారీలోని ధాన్యాన్ని తెల్లవారేసరికి మాయం చేసి వట్టి లారీ ని ఉంచారు ఈ లారీలో ఎత్తిన 400 బస్తాల ధాన్యం యాడ్ లోకి తెచ్చిన దుద్దపూడి రైతుకు అవసరం నిమిత్తం దళారికి బస్తా 1600 రూపాయలు చొప్పున విక్రయించానని ఒకవైపు రైతు వాయిస్ రికార్డు చెబుతుండగా ఇది సోషల్ మీడియాలో హల్చలైంది అయినప్పటికీ జరిగిన తప్పును కప్పిపుచ్చుకోవటానికి ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ అర్ధరాత్రి 1:00 సమయంలో రైతులు లారీలోని ధాన్యాన్ని పట్టుకుపోయారు అని చెప్తున్నారు ఈ లారీని సాక్షాత్తు ఏఎంసీ చైర్మన్ పట్టుకుని సదరు ఏపీఎం శ్రీనివాస్ కి సిబ్బందికి అప్పజెప్పితే తెల్లారేసరికి లారీలోని లోడు ధాన్యం మాయం అవటం వెనక ఐకెపి వారి వాస్తవం ఉన్నట్లు కచ్చితంగా తేటతెలమవుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా మంగళవారం ఈ లోడు మాయం పై విచారణకు వచ్చిన ఖమ్మం ఏపీ డి నూరుద్దీన్ సైతం తూతూ మంత్రంగా విచారణ జరిపి వెళ్లారు తప్ప ఈ ధాన్యం మాయం వెనుక ఎవరున్నారనేది నిగ్గు తేల్చలేదని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఈ ధాన్యం మాయం వెనక ఏపిఎం శ్రీనివాస్ హస్తం ఉందని ఆరోపిస్తుండగా ఏపిఎం శ్రీనివాస్ మాత్రం ఈ ధాన్యంతో నాకేం సంబంధం లేదని శ్రీనివాస్ కొట్టి పారేస్తున్నారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవినీతి అక్రమాలపై రైతులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయా నందు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది

# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు సేవించి వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**కారేపల్లి నవంబర్ 27 ప్రభాత వార్త:**



పురుగుల మందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. మాదారం గ్రామపంచాయతీ గోవిందు తండాకు చెందిన ఆంగోత్ జగన్ (27) కు కొంత కాలం క్రితం దోర్నకల్ కి చెందిన ఆమని తో వివాహం జరిగింది. వీరికి ఒక పాప, బాబు ఉన్నారు. అయితే ఈ మధ్యకాలంలో మద్యానికి బానిసైన జగన్ ఏ పని చేయకుండా ఖాళీగానే ఉంటున్నాడనీ,ఈ విషయమై ఈనెల 17వ తేదీన భార్యాభర్తల మధ్య గొడవ జరిగి, ఆమని పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో మనస్థాపానికి గురైన జగన్ అదే రోజు పురుగుల మందు సేవించాడు. గమనించిన స్థానికులు అతనిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జగన్ చికిత్స పొందుతూనే, పరిస్థితి విషమించి బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు. భార్య ఆమని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజకుమారి తెలిపారు.

## సన్నరకం వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వడం సంతోషకరం

### - వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి

**తల్లాడ, నవంబర్ 27, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వరికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇవ్వడం సంతోషకరం అని వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి అన్నారు. బుధవారం తల్లాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సహకార సంఘంలో సన్నరకం ధాన్యాన్ని అమ్ముకున్న ప్రతి రైతుకు క్వింటాకు రూ. 500 బోనస్ను అమ్మిన మూడో రోజే రైతుల అకౌంట్లలో వేస్తుందని వెల్లడించారు.అర్హులైన ప్రతి రైతుకు బోనస్ అందుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లపై ఆరోపణలు నిరాధారాలు: సుప్రీం కోర్టు

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 27 - ప్రభాతవార్త:**

మంగళవారం సుప్రీం కోర్టు భారత ఎన్నికల ప్రక్రియలో మళ్ళీ పేపర్ బ్యాలెట్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల పనితీరుపై (ఈవీఎం) పిటిషనర్ డాక్టర్ కౌల్ చేసిన వాదనల్లో ఎటువంటి వాస్తవాలు లేవని న్యాయస్థానం పేర్కొంది.న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పీ.బీ. వరాలేల నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించింది. తీర్పులో, "పొలిటికల్ పార్టీలు ఈవిఎంలపై విజయం సాధించినప్పుడు ఎలాంటి అభ్యంతరాలు లేవని, ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ ఇవిఎంలు తారుమారైనట్లు ఆరోపణలు వస్తాయన్నారు. చంద్రబాబు నాయుడు ఓడినప్పుడు ఈవిఎంలు తారుమారయ్యాయని అన్నారు. ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి ఓడినప్పుడు, అదే ఆరోపణలు చేస్తున్నారని ధర్మాసనం స్పష్టం చేసింది.అయితే, రాజకీయ పార్టీలు ఈవిఎంలపై ఎటువంటి అభ్యంతరాలు లేనప్పుడు, పిటిషనర్‌కు మాత్రమే సమస్య ఉందని న్యాయమూర్తి విక్రమ్ నాథ్ వ్యాఖ్యానించారు.సుప్రీం కోర్టు తుది నిర్ణయంగా పేపర్ బ్యాలెట్ వ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టాలని చేసిన అభ్యర్థనను తిరస్కరించింది.

# మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు రైతులు అవగాహన అలవర్చుకోవాలి





**కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం బాసిత్‌నగర్ గ్రామంలో మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగురైతులకు బుధవారం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి పలు సూచనలు చేశారు.ఈ యాసంగి పంట కాలంలో మండలంలో ముచ్చర్ల, జాస్తిపల్లి రెవిన్యూ గ్రామాల్లో రైతులు పత్తి పంటను తీసేసి 2వ పంటగా మొక్కజొన్న పంట సాగుపై ఆసక్తిని చూపిస్తున్నారు.అందులో భాగంగా కొంత మంది రైతులు మొక్కజొన్న సీడ్ విత్తనోత్పత్తి సాగు వైపు ఆసక్తిని చూపిస్తున్నారు.ఈ క్రమంలో విత్తనోత్పత్తి మొక్కజొన్న అనగా ఆడ,మగ మొక్కజొన్న సాగు చేయు రైతులు గ్రామాలలో తిరిగే కంపెనీల ఏజెంట్ల నుంచి అగ్రిమెంట్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా తెలిపారు.గ్రామాలలో కొంత మంది రైతులను ఎంచుకొని మొక్కజొన్న విత్తనాలు వేయాలని మందులు ఉచితంగా ఇస్తామని,ఎకరాకి 30 నుంచి 40క్వింటాళ్ళు దిగుబడి వస్తుందని రైతులను మోసం చేస్తున్నారని వారు పెట్టే ప్రలోభాలకు గురి కాకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ప్రధానంగా ఏజెంట్ నుంచి రూ.100 బాండ్ పేపర్ రాయించాలని వారు చెప్పిన విధంగా దిగుబడి రాకపోతే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయుటకు బాండ్ పేపర్ ఉపయోగపడుతుందని అన్నారు.ఏజెంట్ ఎక్కడి వారు వారి పూర్తి వివరాలు సేకరించుకుని ప్రతి కండిషన్ బాండ్ పేపర్ పై రాయించుకోవాలని ఏదైనా మోసం జరిగితే ఏజెంటు పై పోలీసులకు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులు జాగ్రత్తలు పాటించి ఆడ, మగ మొక్కజొన్న సాగు రైతులు జాగ్రత్తగా ఉండాలని వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పించి చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో ముచ్చర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి జి.దీపక్ రెడ్డి, రైతులు ధరావత్ బాలు, బత్తుల కృష్ణ, సునావత్ సూర్య, కర్నాటి వెంకటేశ్వర్లు,ధరావత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం లబ్ధి పొందేలా ప్రజా ప్రభుత్వ పథకాలు

**ఖమ్మం, నవంబర్ 28 ప్రభాత వార్త :**

ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబం లబ్ధిపొంది సంతోషంతో ఉందని తెలుపుతూ తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. అలేఖ్య పుంజాలాచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బుధవారం నాయుడుపేట చౌరస్తాలో ప్రజాపాలన విజయోత్సవం నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలను ఆవిష్కరిస్తూ, రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా, మూసి రివర్ డెవలప్మెంట్, స్పోర్ట్స్ యునివర్సిటీ, 25 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం, డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం ద్వారా మెయిన్స్ పరిక్షకు అర్హత పొందిన అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, సన్న రకానికి క్వింటాల్ కు 500 బోనస్ అదనంగా అందిస్తూ, త్వరగా కొనుగోలు చేసేలా చేపట్టిన చర్యలు, డ్రగ్స్ అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై తమ సాంస్కృతిక కళా ప్రదర్శనలు ద్వారా కళాకారులు వివరించారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ/ మైనారిటీ సంక్షేమ అధికారి కె. సత్యనారయణ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, ఎం.పి.డి. ఓ. కుమార్, మండల విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రావు, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షానే

**-కెసిఆర్ చెప్పినట్టే కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆగం**

**-బీఆర్ఎస్‌కు కేసులు జైలు, కొత్తవి కావు**

**-స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి**

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షానే ఉండేది బీఆర్ఎస్ పార్టీనే అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బుధవారం పట్టణంలో బారాస మండల పార్టీ సమావేశం సందర్భంగా ముందుగా స్థానిక బ్రిడ్జి సెంటర్ నుండి సమావేశం జరిగే గుప్తా ఫంక్షన్ హాల్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి




రేగా పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గుప్తా ఫంక్షన్ హాల్ లో భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ సునీల్ కుమార్ అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ ... రాష్ట్రంలో పాలన గాలికి వదిలేసి కెసిఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టే విధంగా పాలన జరుగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై ప్రజలకు ఇబ్బంది వస్తే తెలంగాణ భవన్ ప్రజల సమస్యలు పరిష్కరించే వేదికగా మారిందని అన్నారు. బారాసా కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని జోష్యం చెప్పారు. అనంతరం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ .. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని, నేడు మాయమాటలు చెప్పిన ప్రభుత్వం అధికారం చేపట్టి రైతాంగాన్ని ప్రజలను మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని, ప్రజా సమస్యలపై బి ఆర్ఎస్ శ్రేణులు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో భవిష్యత్తులో ఎగిరేది గులాబీ జెండా అని అన్నారు.. గ్రామాల్లో పట్టణాల్లో మన పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లి స్థానిక ఎన్నికల్లో అత్యధిక పంచాయతీలు గెలిచే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి, వెంకటాపురం మండల అధ్యక్షుడు గంప రాంబాబు, చర్ల మండల కన్వీనర్ కో.కన్వీనర్ దొడ్డి తాతారావు, అయినవోలు పవన్ కుమార్, దుమ్ముగూడెం మండల కన్వీనర్ కో.కన్వీనర్ కనితి రాముడు, ఎండి జానీ పాషా, భద్రాచలం మండలం సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, తుమ్మలపల్లి గణేష్, మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజ, లక్ష్మీ, కె.వి.రమణ, గాడిద దామోదర్, ప్రకాష్ తదితర మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ రంగాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**-ఎంఈఓ రమాదేవి**

**-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



విద్యార్థులు శారీరక మానసిక దృఢత్వం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయని విద్యతో పాటు క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని భద్రాచలం మండల విద్యాశాఖాధికారి రమాదేవి, లయన్స్ క్లబ్ పి ఎంజెఎఫ్ మెంబర్ మదన్ మోహన్ అన్నారు. బుధవారం స్థానిక నన్నపనేని మోహన్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, జడ్పీబాలికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని అభిప్రాయపడ్డారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు లయన్స్ క్లబ్ బాధితులకు అండగా ఎన్నో సేవా కార్యక్రమలు నిర్వహిస్తుందని ఇప్పుడు విద్యార్థులకు కూడా క్రీడా పరికరాలను అందించి మరోసారి లయన్స్ క్లబ్ తమ ఔదార్యాన్ని చాటుకుందని అన్నారు. భద్రాచలం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గాదె మాధవరెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, పల్లంటి దేశప్ప, అనుగోజు నరసింహచారి, ఉడతా రమేష్‌తోపాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త :**మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామ శివారులో పేకాట స్థావరం పై పహాడ్ ఎస్సై ఈ రాజేష్, జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ దాడుల లోనలుగురుపేకాటరాయుళ్లను 29 వేల నగదు 4 ద్విచక్ర వాహనాలు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు నలుగురు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## మహిళలు స్వశక్తితో ఆర్థికంగా బలపడాలి

**-ఐటిడిఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా ఐటీడీఏ సహకారముతో స్వశక్తితో జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని ఆరోగ్యకరమైన తినుబండారాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పిస్తున్న మహిళలకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని ఐటీడీఏ పరిపాలనాధికారి అధికారి సున్నం రాంబాబు అన్నారు. బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం రోడ్డులోని గోపాలకృష్ణ థియేటర్ ఎదురుగా భద్రాద్రి శ్రీరామ జాయింట్ లియాబిలిటి యూనిట్ మహిళల మిల్లెట్ మ్యాజిక్ న్యూట్రిషన్ బిస్కెట్ షాపును ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు ఎస్ ఓ భాస్కర్, జేడీఎం హరికృష్ణతో కలిసి పూజలు నిర్వహించి ప్రారంభించారు. షాపులోని రాగి, జొన్న మరియు ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారుచేసిన బిస్కెట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లు ఎటువంటి కల్తీ లేకుండా తయారు చేసి ఆర్థికంగా లబ్ధి పొంది జీవనోపాధి కల్పించుకుంటున్నారని, ఖాళీ సమయాలలో ప్రతి మనిషికి ఆరోగ్యానికి పనికివచ్చే మిల్లెట్ బిస్కెట్లు కొర్రలతో తయారు చేసే బిస్మిల్లా బాద్, రాగి మరియు జొన్న జావా, ప్రతి సోమవారము ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ముఖ్య సందర్భాలలో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రముఖులకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఎటువంటి కల్తీ లేకుండా వారు సొంతంగా తయారు చేసిన ఈ తిను బండారాలు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలని అన్నారు. మిల్లెట్ బిస్కెట్లు, కొర్రలతో తయారు చేసే బిస్మిల్లా బాద్, రాగిజావ ,జొన్న జావా శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని సమపాలల్లో కలిపి తయారు చేస్తారని అటువంటి ఆరోగ్యాన్నిచ్చే తినుబండారాలు ఇంటిల్లిపాది తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు సరసమైన ధరలకు మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లు అందించి వీటి యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలిసేలా మహిళలు వాటి తయారీ విధానం గురించి షాపుకు వచ్చే ప్రజలకు భక్తులకు తెలియజేయాలని, అలాగే బిస్కెట్లకు సంబంధించిన మ్యాప్ తయారుచేసి షాప్ ముందు ప్రదర్శించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్, గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, సమ్మక్క, మంగ వేణి, నాగ ప్రమీల, చుక్కమ్మ, రూప తదితరులు పాల్గొన్నారు.

## పోటు ప్రసాదు మృతి సిపిఐ కి తీరని లోటు

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద పార్టీ జెండాను అవగతం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో రవి మాట్లాడుతూ తరతరాలుగా పోటు కుటుంబం సిపిఐ కి ఎనలేని సేవలు చేశారన్నారు. కుటుంబం కమ్యూనిస్టు నేపథ్యం కావడంతో చిన్న నాటి నుండే విప్లవ భావాలను పునికి పుచ్చుకున్న ఆయన విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి దశ నుండి పోరాటాల నిర్వహించారు. అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఉన్నారని చెప్పారు. చివరివరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ తుది శ్వాస విడిచారని అన్నారు. మంగళవారం ఖమ్మం లోని లకారం ట్యాంక్ బండి పై వాకింగ్ చేస్తుండగా చాతిలో నొప్పి అనిపించడంతో ప్రక్కనే ఉన్న బెంచి పై కూర్చున్నారని, కొద్ది నిమిషాలకే ఒక్కసారిగా కుప్ప కూలిపోవడంతో తోటి వారు గమనించి ఆసుపత్రికి తరలిస్తుండగా తుది శ్వాస విడిచారని చెప్పారు. ఆయన మృతి పార్టీతోపాటు కుటుంబానికి తీరని లోటని, తీవ్ర సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్టు ప్రకటించారు. మీసాల భాస్కరరావు, ఎస్ వి ఎస్ నాయుడు, మా రెడ్డి శివాజీ, పందా సత్యానంద్, చాడే శోభన్, త్రిమూర్తులు, మహేష్, రామరాజు, కుమారి, రామారావు, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంకి రాము కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

*సారపాక, ప్రభాతవార్త :*

బూర్గంపాడు మండలం సారపాకలో ఇటీవల సారపాక గ్రామ అధ్యక్షుడు ఎల్లంకి రాము తండ్రి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే పాయం వెంట బూర్గంపాడు మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కణితి కృష్ణ, బెల్లంకొండ రామారావు, వాసుదేవరావు, కాటం వెంకటరామిరెడ్డి, తేజావత్ దేవి, ఇంగువ రమేష్, తిరుపతి చంటి, శేషి రెడ్డి, బేబీ రాణిలు ఉన్నారు.

# బాల్య వివాహరహిత భద్రాద్రి కై ప్రతిజ్ఞ పూనుదాం

## - జిల్లా పాలనాధికారి జితేష్. వి.పాటిల్

*కొత్తగూడెం లీగల - ప్రభాతవార్త:*

బాల్యవివాహాలను నిర్మూలించాలంటే సామాజిక భాగస్వామ్యం ఎంతో కీలకమని అందుకు అందరం కలిసి బాల్యవివాహాలను చేయము ప్రోత్సహించము అని ప్రతిజ్ఞ పూనుదామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పాల్వంచలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈరోజు దేశవ్యాప్తంగా బాల్య వివాహల నిర్మూలనకై అన్ని జిల్లాల్లో ఒకేసారి ప్రతిజ్ఞ చేస్తున్నారని ఇది బాలల యొక్క భవిష్యత్తుకు ఎంతో కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని సూర్యపేటకై నిరంతరం శ్రమించాలని కోరారు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన





కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని పారాలిగల్ వాలంటీర్ల ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు చిన్నపిల్లలకు మ్యారేజ్ చేస్తే పెళ్లి చేసిన వారికి పురోహితుడికి వచ్చిన బందు గణాల పై కేసు నమోదు అయితే రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయలు వరకు విధించవచ్చునని తెలిపారు. బాలలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐడీ సంస్థ కోఆర్డినేటర్ రాజేష్, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు సాదిక్ పాషా, అంబేద్కర్, జిల్లా సంక్షేమాధికారి లెనీనా, జి సి డి ఓ అన్నామని, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, డి సి పి ఓ హరి కుమారి, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి తులసి, సీనియర్ అడ్వకేట్ మెండు రాజమల్లు, ఏఐడీ కుటుంబరావు, శేఖర్, మోహన్, జ్యోతి, 1098 టీం, సఖి వన్ స్టాప్ సెంటర్ టీం, డిస్టిక్ హబ్ టీం, అంగన్వాడీలు మరియు ఆశా వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఆర్ఎంపీ క్లీనిక్‌ను తనిఖీ చేసిన జిల్లా ఔషద తనిఖీ అధికారి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 27 - ప్రభాతవార్త:*



ఎటువంటి లైసెన్సు లేకుండా అల్లోపతి మందులు నిల్వ ఉంచి, విక్రయిస్తున్న బొమ్మనపల్లి గ్రామం, టేకులపల్లి మండలంనకు చెందిన ఒక గ్రామీణ ఆర్ఎంపీ వైద్యుని వద్ద సుమారు రూ. పదిహేను వేల రూపాయలు విలువైన 25 రకాల మందులను జప్తు చేయడం జరిగినది. జప్తు చేసిన మందులను కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగింది. ఇట్టి జప్తు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఔషద నియంత్రణ సహాయ సంచాలకులు బి. రాజ్యలక్ష్మి గారి పర్యవేక్షణ లో జిల్లా ఔషధ తనిఖీ అధికారి సంపత్ కుమార్ జరిపారు. అనుమతులు లేకుండా మందుల విక్రయం నేరమని, లైసెన్సు లేకుండా ఎటువంటి మందులు విక్రయించరాదని, నిబంధనలు ఉల్లంఘించినచో డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం క్రింద కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

## పోటు ప్రసాద్‌కు సీపీఐ జిల్లా సమితి ఘన నివాళి



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 27 - ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ (63) ఖమ్మంలో గుండెపోటుతో బుధవారం ఉదయం మృతిచెందారు. మృతదేహాన్ని పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో ఉంచారు. మృతదేహాన్ని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించి నివాళులర్పించారు, ప్రసాద్ మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఎస్ డి సలీం, సారెడ్డి పుల్లారెడ్డి, రావులపల్లి రవికుమార్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, నాయకులు వట్టికొండ మల్లికార్జునరావు, వాసిరెడ్డి మురళి, జి రామకృష్ణ, మైనార్టీ సంఘం నాయకులు, కొత్తగూడెం ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి తదితరులు మృతదేహాన్ని సందర్శించిఘన నివాళులర్పించారు. విద్యార్థి, యువజన సంఘం నాయకుడిగా, ఏఐటీయూసీ నాయకుడిగా, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పార్టీకి, ప్రజా సంఘాలకు యెనలేని సేవలందించిన మచ్చలేని నాయకుడు పోటు ప్రసాద్ అని, అయన ఆకస్మిక మృతి తీవ్ర ద్రిగ్భాంతికి గురిచేంసిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 29న ఖమ్మంలో జరిగే అంత్యక్రియలకు పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు తరలిరావాలని కోరారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర...

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 27 - ప్రభాతవార్త:*

రైతులకు గిట్టుబాటు ధ రకల్పించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ బుధవారంతెలిపారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అధికంగా లభిస్తుంది తెలిపారు. రైతులు ౦తులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని, ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## కంపెనీస్థాయి చెస్ పోటీల్లో సత్తాచాటిన కార్మికులు



*రుద్రంపూర్, నవంబర్ 27 - ప్రభాతవార్త:*

భూపాలపల్లి లో జరుగుతున్న కంపెనీ స్థాయి చేస్ పోటీలలో విజేతలుగా నిలిచి కొలిండియా పోటీలకు కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ కార్మికలు అర్హత సాధించారు. భూపాలపల్లి లో జరుగుతున్న కంపెనీ స్థాయి చేస్ పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన కొత్తగూడెం/కార్పొరేట్ క్రీడాకారులను భూపాలపల్లి జీఎం ఏనుగు రాజేశ్వరరెడ్డి అభినందించారు. సెక్యూరిటి డిపార్టుమెంటు కి చెందిన కే శివకుమార్, కే రామ లక్ష్మణ రెడ్డిలు ఈ పోటీలలో విజేతలుగా నిలిచారు. స్టాండ్ బై గా మడిపెల్లి శ్రీనివాస్ నిలవడం పట్ల కార్పొరేట్ అధికారులు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను అభినందించారు. ఈ పోటీలలో కొత్తగూడెం/కార్పొరేట్ టీం మేనేజర్ గా మామిడిపల్లి మధుకృష్ణ, క్రీడాకారులు టీ శ్రీనివాస్, కె శివకుమార్, మడిపెల్లి శ్రీనివాస్, రామ లక్ష్మణ రెడ్డి, డి రాంబాబు లు పాల్గొన్నారు. వారిలో కంపని లెవెల్ విజేతలుగా కె శివకుమార్,రామ లక్ష్మణ రెడ్డి స్టాండ్ బై గా మడిపెల్లీ శ్రీనివాసరావు లు నిలిచారు.

## దీక్షా దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త జయప్రదం చేయాలి : వనమా



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 27 - ప్రభాతవార్త:*

ఈనెల 29వ తేదీన దీక్షా దివాస్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగే దీక్షా దివాస్ కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గం నుండి 1000 మందికి తగ్గకుండా కార్యకర్తలు హాజరుకావాలని తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ అన్నారు. పార్టీ పటిష్టత కోసం, స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం అందరూ పాటుపడాలని అన్నారు. ఈ సన్నాహక సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ లు బుక్య సోనా, బాదావత్ శాంతి, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ అంబుల వేణు, రుక్మేందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ ఎంపిటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటీల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.


## జి టి ఏ భద్రాద్రి జిల్లా కమిటీ అధ్యక్షుడుగా భూక్యా తారాచంద్

### - ప్రధాన కార్యదర్శిగా సపావట్ లాల్ సింగ్ ఎన్నిక

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఉపాద్యాయ సంఘం ( జి టి ఏ )భద్రాద్రీ జిల్లా నూతన కమిటీని రాష్ట్ర జి టి ఏ అధ్యక్షుడు కాసం ప్రభాకర్ ఆద్వర్యంలో బాబు క్యాంప్ ప్రధానోపాధ్యాయురాలు నీరజ అధ్యక్షతన బుధవారం స్థానిక బాబూ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అడ్ హాక్ కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడుగా బూడిదగడ్డ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు బి. తారచంద్‌ను, ప్రధాన కార్యదర్శి గా కూలీ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు యస్. లాల్‌సింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటుకోశాధికారి గా భాస్కర్ రావు, అసోసియేట్ అధ్యక్షులు గా తభితా సంద్యారాణి యం గుణిరామ్ ఉపాధ్యక్షులు గా మోహనరావు , దేవీలాల్, బాసు, లాలుకార్యదర్శులుగా సుధాకర్, బాలాజీ, రత్న కుమార్ , వెంకట రాములుమహిళా కార్యదర్శులుగా భారతీ , లలిత ,అరుణ కుమారి గౌరవ అధ్యక్షురాలు గా నీరజ, మధురవాణి , జిల్లా కౌన్సిలర్స్ గా బండి సుబ్బారావు, ఆర్





సురేష్ బాబు, షేక్ దస్త గిరి, యం శ్రీనివాస్, ఎ చందర్ రావు , హెచ్ రామారావు , జి లక్ష్మీనారాయణ , వై మధు సూద నరావు , యస్ వి రాజు నాగేశ్వరరావు , హకీం లను ఎన్నుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో పనిచేస్తుందని తెలిపారు.

### పోలీస్ అధికారులు , సిబ్బంది
# తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్




పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమస్యలు, కళ్ళపరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోతెరపి, గుండె సంభంధిత పరీక్షలు మరియు రక్త పరీక్షలు చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు,ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు.చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని,అందుమూలంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. ఇటీవల జిల్లాలో కొంతమంది పోలీస్ అధికారులు సిబ్బంది అనారోగ్యాలతో బాధపడుతున్నారని దృష్టికి వచ్చి సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల దృష్ట్యా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈ రోజు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ,తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు,మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.మొత్తం 120 మంది సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ వినయ్ కుమార్,ఎస్సైలు సుమన్,సురేష్, రాజశేఖర్,రాజేష్,యాయతి రాజు,జీవన్ రాజు,అశ్వారావుపేట సీఐ కరుణాకర్,వైద్య నిపుణులు ముక్కంటేశ్వర రావు, యుగంధర్ రెడ్డి,కోరా మరియు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్లు, జీవో నెంబర్ 76 లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దారులు తో ప్రజావాణిలో వచ్చిన భూమి ఫిర్యాదులు, జీవో నెంబర్ 76, పోడు భూముల సమస్యలపై మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై త్వరితగతిన నివేదికలు అందించాలని, సమస్యలతో కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురి కాకుండా తగిన పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. జీవో నెంబర్ 76 ప్రకారం వచ్చిన దరఖాస్తులను తాసిల్దారులు అందరూ తమ పరిధిలో క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి అయినవి, ఇంకా పరిశీలన చేయవలసినవి, పరిశీలన అనంతరం తిరస్కరించిన దరఖాస్తులు, డిమాండ్ నోటీస్ జారీ చేసిన దరఖాస్తులు మరియు చెల్లింపులు పూర్తిచేసిన దరఖాస్తులు మొత్తం పూర్తి వివరాల తో కూడిన నివేదికలనుఅందించాలని ఆదేశించారు.జీవో నెంబర్ 76 ప్రకారం 2014 ముందు ఉన్న ధ్రువీకరణ పత్రాలు తప్పకుండా దరఖాస్తుకు జతపరచాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. తాసిల్దార్లు తమ పరిధిలోని పోడు భూమి సమస్యలకు సంబంధించి ఎవరైతే దరఖాస్తు చేసుకొని వివిధ కారణాలవల్ల మంజూరు అయి ఉండి పట్టా పాస్ పుస్తకం జారీ అవ్వలేదో వారి వివరాలకు సంబంధించి నివేదికలను అందించాలని, తద్వారా వారి యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తామని కలెక్టర్ అన్నారు. జిల్లాలో మొత్తం 323 ఇందిరమ్మ ఇండ్లు అందుబాటులో ఉన్నాయని, వాటికి గాను లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆయన అన్నారు. లబ్ధిదారులు ఎంపికగాను తాసిల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి నిరుపేద కుటుంబాలను గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలు మరియు నిరుపేద కుటుంబాలు నివసించే కాలనీలో సందర్శించి పేదలను గుర్తించాలన్నారు. రానున్న మూడు రోజుల్లో నిరుపేద కుటుంబాలను గుర్తించి నివేదికలో అందించాలని, నివేదికలను అనుసరించి ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి అందరి సమక్షంలో లబ్ధిదారుల జాబితా పై అభ్యంతరాలు సేకరించాలని అన్నారు. అనంతరం లబ్ధిదారుల ఎంపిక తుది జాబితా సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అధికారులు ఎటువంటి అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదనికలెక్టర్ హెచ్చరించారు.

### పోటు ప్రసాద్ మరణం సిపిఐకి పూడ్చలేని లోటు...

జూలూరుపాడు, నవంబర్ 27 - ప్రభాతవార్త:



సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మరణం పార్టీకి పూడ్చలేని లోటని సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు ప్రగాఢ సానుభూతి సంతాపం ప్రకటించారు .బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ వాకింగ్ చేస్తూ గుండెపోటుకు గురై మృతి చెందారు వారి మరణ వార్త దిగ్భ్రాంతికి గురిచేసింది ఈ నేపథ్యంలో సిపిఐ జూలూరుపాడు మండల డి సమితి పక్షాన ఒక ప్రకటనలో పోటు ప్రసాద్ మృతికి సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది.పోటు అకాల మరణం ప్రజా ఉద్యమాలకు, పార్టీకి,తీరని లోటని అన్నారు.ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాల్లో పోరాటాల్లో కలిసి పనిచేశారని గుర్తు చేశారు., సంతాపం ప్రకటించిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బై నాగుల్ మీరా, సిపిఐ నాయకులు ఎల్లంకి మధు, కంచర్ల రాఘవేంద్రరావు,తదితరులు నివాళులర్పించారు

### గుండా సీతారాములకు ఘనంగా నివాళులు

జూలూరుపాడు, నవంబర్ 27 - ప్రభాతవార్త:



ప్రముఖ పాత్రికేయుడు గుండా సత్యనారాయణ తండ్రి గుండా సీతారాములు కు పలువురు పాత్రికే యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పిం చారు బుధవారం కాకర్లలో జరిగిన దశదిన కర్మకు హాజరై సీతారాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపసాన్నిభూతిని తెలియజేశారు సంతాపం తెలిపిన వారిలో కాల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరు కోటేశ్వరరావు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు తిప్పర్తి శివ సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ పాత్రికేయులు నల్లగట్ల దిలీప్ కుమార్, మోదుగు ఆదామ్, సిద్ధిక్, కృష్ణ ప్రసాద్, రాజకీయ పార్టీల నాయకులు ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు నర్వి నేని పుల్లారావు వేల్పుల నరసింహారావు ధరావత్ రాంబాబు ఎల్లంకి మధు నాగుల్ మీరా షేక్ చాంద్ బాషా, చారి, మండల వ్యవసాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్, శోభన్ బాబు తదితరులు ఉన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

### గ్లోబ్ టాలెంటెడ్ లేడీస్ అండ్ కిడ్స్ ఆధ్వర్యంలో ఒడిబియ్యం అందజేత





పాల్వంచ టౌన్, నవంబర్ 27 - ప్రభాతవార్త: గ్లోబల్ టాలెంటెడ్ లేడీస్ అండ్ కిడ్స్ ఒరిజినల్ ఫౌండేషన్ ఫౌండర్స్ వాసవి సిస్టర్స్ గరికపాటి జయలక్ష్మి, పామిడి నాగమణి ఆధ్వర్యంలో అమ్మవారికి ఒడిబియ్యం అందజేత కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వశాంతి కోసం మహా యజ్ఞంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ అధ్యక్షురాలు డాక్టర్ పెండ్యాల రోజా లక్ష్మీ, కార్యదర్శి చిల్లంచర్ల అనిత, కోశాధికారి సంకారమాకుమారి, గౌరవ అధ్యక్షురాలు చలువాది రాజ్యలక్ష్మి, 18 మంది కోఆర్డినేటర్స్, ఆర్యవైశ్య సోదరులు కలసి నిర్వహిస్తున్నటువంటి మన అమ్మకు సారె, మన ఊరిలో ఉన్నటువంటి అమ్మవార్లకు, ప్రతి నెల ఒక్కొక్క అమ్మవారికి వడి బియ్యం సమర్పిస్తున్నాము ఈరోజు జరిగిన ఒడిబియ్యం సమర్పణ కార్యక్రమంలో అమ్మవారికి వడి బియ్యం సమర్పించడానికి సహకరించిన పసుమర్తి పద్మజ నాగేశ్వరరావు దంపతులు పసుమర్తి మోనిక సందీపు పాల్గొన్నారు

### ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజామహోత్సవాలు



పాల్వంచ టౌన్, నవంబర్ 27 - ప్రభాతవార్త: పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజామహోత్సవాలు నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.తెలంగాణా రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్ప స్వామి దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో మండల పూజా మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవాలయం పూజారి మాధవన్ నంబూద్రి, బృందావనం నరసింహమూర్తిల ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. స్వామి వారి మేలుకొలుపు, మహా గణపతికి అష్ట ద్రవ్యములతో హోమం, లక్ష్య పత్రిపూజ మహాభిషేకం వంటి ప్రత్యేక పూజలు జరిగాయి. స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాఈ సందర్బంగా దీక్షపొందిన స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించగా, అన్నదానన్ని కొత్వాల ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో దేవాలయ ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, కాల్వ భాస్కర్ రావు, బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్, వేమా రెడ్డి, దేవస్థానం కమిటీసభ్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# జయరామరెడ్డి సేవలు మరువలేనివి





**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**

సీపీఐ పార్టీలో పనిచేస్తూ ప్రజలు, రైతాంగ సమస్యలపై ఉద్యమించిన మందపాటి అనంత జయరామరెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని సీపీఐ మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్ అన్నారు. మందపాటి అనంతజయరామరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా తూరుబాక గ్రామంలోని ఆయన స్మారక స్థూపం వద్ద పలువురు సీపీఐ పార్టీ నాయకులు బుదవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ ... తూరుబాక గ్రామపంచాయతీ పరిధిలో తన సొంత భూమిలో ప్రజలకు ఇంటి స్థలాలు పంచి నిస్వార్ధంగా పనిచేసిన నాయకుడు మందపాటి అనంతజయరామిరెడ్డి అని ఆయన కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై పోరాడాలు నిర్వహించాలని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు మందపాటి సుధాకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కలిమి ఎల్లారెడ్డి, లింగయ్య, అంజిరెడ్డి, మాజీ సర్పంచ్, చందు, బొల్లోజు వేణు, రాజకొండ సురేష్, గంధం రామకృష్ణ, అన్నెం వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి



**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**

రైతులు తాము పండించిన వరిపంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. లక్ష్మీనగరం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించిందని, దానితో పాటుగా క్వింటాకు రూ.500లు బోనస్‌ను అందిస్తుందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రైతులకు రుణమాఫీ చేసి రైతు కళ్లల్లో ఆనందాన్ని, వారి జీవితాల్లో వెలుగులు నింపిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మట్టా శివాజీ, తోటమళ్ళ సుధాకర్, లంకా రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నా అరుణాచలంలో వైభవంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం



**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంచిన్నఅరుణాచలంలో సామూహిక శ్రీరమ సాహిత సత్యనారాయణస్వామి వ్రతాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక మంది దంపతులు, భక్తులు వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తుపాకుల



**ముదిగొండ ప్రభాతవార్త:**

ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున ముదిగొండ సొసైటీ అధ్యక్షులు తుపాకుల యలగొండ స్వామి, గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం తుపాకుల యలగొండ స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు కోరే ప్రభుత్వామని అన్నారు. రైతులకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుతుందని అన్నారు. సన్న ధాన్యానికి ప్రజా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సంబంధించిన అన్ని వాగ నెరవేరుస్తుందని అన్నారు రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాలలో డబ్బులు అయ్యేవిధంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఇఓ వెంకటరత్నం, ఏఈవో నాగులు మీరా, సొసైటీ డైరెక్టర్ పూర్ణచంద్రరావు, రైతులు వట్టికూటి వెంకటేశ్వర్లు, పచ్చ సీతారామయ్య, లక్ష్మారెడ్డి, సైదులు, హనుమంతరావు, రామారావు, గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి -టీజేఎస్ పార్టీ నియోజకవర్గ కో.ఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే కేటాయించాలని తెలంగాణ జన సమితి పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.ఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్ కోరారు. భద్రాచలం పట్టణంలో రెండవ విడత నిర్మించిన సుమారు 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని అర్హులైన నిరు పేదలను గుర్తించి గతంలోనే ఇండ్లు కేటాయించారని, కొన్ని అనివార్య కారణాలవల్ల కేటాయించిన వారికి ఇండ్లు పంపిణీ చేయలేకపోయారని, గత సంవత్సరం ఇండ్లు వచ్చిన పేదలకే ఆ ఇండ్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత కొద్ది రోజులుగా అప్పటి ఇండ్ల జాబితా మారుస్తున్నారనే ప్రచారం జరుగుతుందని, ఏ ఒక్క పేరు మారిన సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గ్రామ సభకు పిలిచిన 117 మంది లబ్ధిదారులకు డిసెంబర్ 9 లోపు ఇండ్ల పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలని, ఏ విధమైన అవకతవకలు జరిగేందుకు ఆస్కారం లేకుండా గుర్తించిన పేదలకే ఇండ్లు కేటాయించే విధంగా ఆదేశించాలని ఆయన కోరారు. రాజకీయ కారణాలు పక్కనపెట్టి అర్హులైన పేదలకే ఇండ్లు దక్కాలని ఆయన అన్నారు. ఏ ఒక్క పేరు మారిన ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని ఆయన తెలిపారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలి

**బోనకల్. ప్రభాతవార్త,**



కెజిబివి ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ ఇవ్వాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ కస్తూర్బా పాఠశాల ఎదుట మధ్యాహ్న భోజన సమయంలో సమస్యలతో కూడిన ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కెజిబివి ఉపాధ్యాయులకు సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ వర్తింపజేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పిఆర్సి కమిటీ సిఫారసు మేరకు ప్రతి సంవత్సరం1000 ఇంక్రిమెంట్ ఇవ్వాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని, మెస్ చార్జీలు పెంచాలని కేర్ టేకర్స్ ను నియమించాలని, ఆప్షనల్ హాలిడేస్ వినియోగించుకోవడానికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు మండల ఉపాధ్యక్షులు పి.గోపాల్ రావు మండల కార్యదర్శి చిన్న రంగారావు కెజిబివి ఉపాధ్యాయులు రత్న కుమారి, పి. రాణి, మరియమ్మ, సుధారాణి, సుజాత, లావణ్య, ఝాన్సి, సునీత, మేరీ రాణి, చంద్రకళ, నిర్మల, లక్ష్మీ శైలజ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మల్లికార్జున్, సిఆర్పి నాగుల్ మీరా, అబ్రహం పాల్గొన్నారు

# ఖమ్మంలో దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలి.

**బోనకల్లు. ప్రభాతవార్త.**



ఖమ్మంలో జరుగు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు విజయవంత చేయాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. బుధవారం రావినూతల గ్రామంలో పార్టీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ సీఎం కేసీఆర్ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆయన త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు తిరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మధుర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు కొమ్మినేని ఉపేందర్, కాకాని శ్రీనివాసరావు, బెజవాడ మల్లికార్జున్ కంచర్ల బాబు వెంగళ కనకయ్య ఇటికాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో

**ముదిగొండ ప్రభాతవార్త నవంబర్ 27**



మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.శ్రీధర్ స్వామి పరిశీలించారు. ముదిగొండ మండలంలోని ఎడవెల్లి, ఆమ్మపేట తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ఎంపీడీఓ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క మొక్క బ్రతికేలా చర్యలు తీసుకోవాలని నాణ్యమైన మట్టిని వాడాలన్నారు. అనంతరం పల్లె ప్రకృతి వనంలోని మొక్కలకు ప్రతీరోజు నీరు అందించడం, కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు వేరు చేయడం, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. వారి వెంట ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయితీ సెక్రటరీలు తదితరులు ఉన్నారు.

# దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం కల్చరల్ నవంబర్ 27 ప్రభాతవార్త

ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ నిర్వహణలో నిర్మిస్తున్న దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర ముఖ్య అతిథులుగా విచ్చేసిన అంతే తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, జనగామ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ బాల్దే మల్లేష్ కురుమ ఇద్దరు కలిసి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రతి జిల్లా నుండి కేవలం 10,000/ రూపాయల పెట్టుబడి పెట్టే స్తోమత ఉన్న సబ్బండ వర్గాల ప్రజల నుండి 26 మందిని తీసుకొని దాదాపుగా వెయ్యి మందితో ఈ సినిమా నిర్మాణం చేపట్టడం ప్రపంచ సినీ చరిత్రలోనే ఒక సంచలనం అని అన్నారు. బల్దే మల్లేశం కురుమ మాట్లాడుతూ తెలంగాణ వీరుల చరిత్రలు ఇప్పటికైనా బయటికి రావాలని అన్నారు. జనగామ జిల్లాలో 26 మంది సహ నిర్మాతలతో కూడిన రెండవ వాల్ పోస్టర్ త్వరలోనే రిలీజ్ చేస్తున్నందుకు గర్వపడుతున్నాం అని అన్నారు. ఖమ్మం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా



చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఖమ్మం జిల్లా కేంద్రంలో రిలీజ్ కావడం ఖమ్మం జిల్లాకే గర్వకారణం అని అన్నారు. దొడ్డి కొమురయ్య సినిమా దర్శకుడు ఎం సేనాపతి మాట్లాడుతూ 1968 లో తెలంగాణ తొలి తర ఉద్యమం ఖమ్మంలో ప్రారంభం కావడం ఆ ఉద్యమం కాస్త తెలంగాణ వ్యాప్తంగా రగులుకోవడం ఆ తర్వాత పరిణామాలతో తెలంగాణ ఏర్పడడం మనందరి అదృష్టం అలాంటి ఖమ్మం గడ్డ నుండి దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ రిలీజ్ కావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని అన్నారు. అనంతరం మహనీయుల ఫోటోలతో ఖమ్మం కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తర్వాత జెడ్పీ హాల్లో ఖమ్మం జిల్లా నుండి సబ్బండ వర్గాల నుండి సహ నిర్మాతలుగా చేరిన 26 మందికి దొడ్డి కొమరయ్య సినిమా టీం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి విజయ్ కుమార్ ఫైనాన్స్ మేనేజర్ మోడీ టయోటా సికింద్రాబాద్, మరియు, మహబూబాబాద్ జిల్లా దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్ జె సత్రు నాయక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ మొలకలపల్లి లక్ష్మీ చౌదరి, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఖిజరుల్లా, గౌరవ సలహాదారులు రావ మల్ల ఉమా యాదవ్, వైస్ చైర్మన్ మామిడాల ఝాన్సీ, జిల్లా కన్వీనర్ దామల్ల జయ, ప్రచార కార్యదర్శి ఆకారపు కృష్ణవేణి, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దపాక విజయ్, గద్దల మరియా కుమారి, షేక్ జమీల్, ఖమ్మం నియోజకవర్గం చైర్మన్ షేక్ యాసిన్, సత్తుపల్లి నియోజకవర్గ చైర్మన్ అల్లాడి రాము, పాలేరు నియోజకవర్గ చైర్మన్ మందాడి సామ్రాజ్యం, మధిర నియోజకవర్గం చైర్మన్ షేక్ ఫక్రుద్దీన్, వైరా నియోజకవర్గ చైర్మన్ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు



## పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలి

**- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- విద్యబలోపేతం కోసం ఉద్దీపకములు**

**- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27

ప్రతిరోజు పిల్లలకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామం జీపీఎస్ పాఠశాలలో ఐటీడీఏ రూపొందించిన ఉద్దీపకము ఇంగ్లీషు, గణిత వర్క్‌బుక్కులను ఐటీడీఏ పీవో బి.రాహుల్‌తో కలిసి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారుచేసిందని, ఇంగ్లీషుమీడియం ప్రవేశపెట్టి అమలుకు చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యపరంగా విద్యార్థులను బలోపేతం చేయడానికి ఐటీడీఏ పీవో బి.రాహుల్ పట్టుదలతో ఉద్దీపకములు రూపొందించడం జరిగిందని ఉపాధ్యాయులందరూ క్రమపద్ధతిలో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో మెరుగైన వసతులను రాష్ట్రప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విద్యార్థుల్లో విద్య బలోపేతం కావడానికి ఉద్దీపకములు ఎంతో ఉపకరిస్తాయని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. జీపీఎస్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఇంగ్లీషులో చదవడం రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయడంలో వెనుకబడుతున్నట్లు ఆకస్మిక తనిఖీల్లో గ్రహించడం జరిగిందన్నారు. అందుకే నిష్ణాతులైన ఉపాధ్యాయులచే 100రోజుల ప్రణాళిక ద్వారా ఉద్దీపకములు రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేరీతిలో వర్క్‌బుక్స్ రూపొందించామని, గణితంలో గణితప్రాథమిక స్థాయి సంఖ్యల నుంచి కూడికలు, గుణకారాలు, తీసివేతలు, భాగాహారాలు వాటికి సంబంధించిన అంశాలను బొమ్మల ద్వారా రూపొందించామని, విద్యార్థులకు ఉపాధ్యాయులు శ్రద్ధతో బోధించాలని, విద్యార్థులు వీటిని పూర్తిస్థాయిలో నేర్చుకోవడం ద్వారా ప్రాథమికస్థాయిలోనే ఇంగ్లీషు, గణిత సామర్థ్యాలను నేర్చుకోవడంలో సఫలీకృతమవుతారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమశాఖ జీపీఎస్ పాఠశాలల్లో 5598మంది చదువుతున్నారని, విద్యార్థుల్లో విద్యావెలుగు నింపేందుకు ఈ ఉద్దీపకములు రూపొందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మణెమ్మ, ఏటీడీవో అశోక్‌కుమార్, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎస్ఈఆర్పీ గాంధీ, తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, హెచ్ఎం ముత్తయ్య, కార్యదర్శి దుర్గాభవానీ తదితరులు పాల్గొన్నారు.



## దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలి

**- పినపాక మాజీ ఎమ్మెల్యే,**

**బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27

ఈ నెల 29న జిల్లా కేంద్రంలో చేపట్టనున్న దీక్షాదివస్ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ఈ నెల 29న దీక్షాదివస్ నిర్వహించనున్నట్లు ప్రతిమండలం నుంచి బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు, ప్రజలు వేలాదిగా తరలిరావాలన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ చేపట్టిన దీక్షతోనే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. దీన్ని పురస్కరించుకొని దీక్షాదివస్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి 500మందికి తగ్గకుండా దీక్షాదివస్‌కు తరలిరావాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి వెయ్యిమందికి తగ్గకుండా హాజరుకావాలని కోరారు. మాజీ ఎమ్మెల్యేలు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ప్రతిమండలంలో బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డుసభ్యులు, సహకారసంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు, ఉద్యమకారులు, టీబీజీకేఎస్ నాయకులు, పార్టీ నుబంధసంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జిగా ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు కేంద్రపార్టీ నుంచి సీనియర్ నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు.

# డిసెంబరు 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన



## మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 27 ప్రభాతవార్త

డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజా పాలన విజయోత్సవాలను జరుపుకోవడం జరుగు తుందని కమిషనర్ అభిషేక అగస్త్య అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం శానిటేషన్ ఇన్స్పెక్టర్లతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.... వేస్టేజ్ ఉన్న ప్రదేశాలను గుర్తించి,, తొలగించినటువంటి ప్రదేశంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అన్నారు 60 డివిజన్లో రోడ్ల వెంబడి ఉన్న సిఎండి వేస్ట్ ని గుర్తించి తొలగించేలా చర్యలు చేపట్టాలని, మనుషుల ద్వారా శుభ్రం చేయడం కాని వాటిని జెసిబి లు ఉపయో గించి తొలగించాలని అన్నారు ప్రతి వీధి ని శుభ్రం చేసేలా శానిటేషన్ ప్లాన్ ఏర్పాటు చేసుకొని స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేసి డేబ్రిస్ క్లీన్ చేసిన తర్వాత ఉన్న ప్రదేశాన్ని శుభ్రపరచడం స్ట్రీట్ క్లీనింగ్ డ్రైన్ క్లీనింగ్ ,బుష్ క్లీనింగ్ చేయాలని అన్నారు డీసల్టింగ్ ఆఫ్ డ్రైన్స్ ఎక్కడైనా కాలువలలో నీరు పోకుండా ఆగిన కాలువలను శుభ్రం చేసేలా చర్యలు చేపట్టాలని మాన్ పవర్ ద్వారా శుభ్రం కానటువంటి కాలువలను జెసిబి ఉపయోగించి శుభ్రపరిచేలా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ వర్కర్స్, స్వచ్ఛభారత్ టీం , సానిటరీ జవాన్స్, సానిటరీ ఇన్స్పెక్టర్స్ ,సానిటరీ సూపర్వైజర్స్, పాల్గొనాలని అన్నారు కాలువలు శుభ్రం చేసే ప్రతి సానిటరీ వర్కర్స్ అందరూ గం బూట్స్ ధరించాలని లేనివారందరికీ బూట్లు ఇవ్వాలని కాలువలు తీయటానికి పారలు ఇవ్వాలని రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలను శుభ్రం చేయడానికి గొడ్డళ్లు కొడవళ్ళు ఉన్నాయా లేవా అని చూసుకొని డివిజన్ వారీగా గొడ్డళ్లు కొడవళ్ళు ఏర్పాటు చేయాలని సానిటరీ సూపర్వైజర్ గారిని ఆదేశించడం జరిగినది ప్రతి ఒక్క సానిటరీ వర్కర్ డివిజన్లో పనికి వెళ్లేటప్పుడు కచ్చితంగా కాళ్ళకి బూట్లు చేతులకి గ్లౌజెస్ యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని కాలువలు తీసే ప్రతి ఒక్కళ్ళు గంబూట్లు ధరించి బ్లౌజ్ ధరించి పారలతో శుభ్రం చేయాలని ఇవన్నీ చూడవలసిన బాధ్యత సానిటరీ ఇన్స్పెక్టర్లకి ఉన్నందున ప్రతి ఒక్క ళ్ళు తప్పనిసరిగా ఇవి ఉండేలా చూడాలని కమిషనర్ గారు సానిటరీ సూపర్వైజర్ సెంటర్ ఇన్స్పెక్టర్లని ఆదేశించడం జరిగింది

## బ్యాంకు మేనేజర్లు అప్రమత్తంగా ఉండాలి

**- మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్**

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27



ప్రతి బ్యాంకు వద్ద సీసీ కెమెరాలు, సెక్యూరిటీ సిస్టమ్ అలారం ఏర్పాటుచేసుకొని జాగ్రత్తగా ఉండాలని మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మణుగూరు మండలంలోని బ్యాంకు మేనేజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల రాయపర్తిలో జరిగిన బ్యాంకు దోపిడీ మరొక ప్రాంతంలో జరగకుండా బ్యాంకు మేనేజర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై మేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకి వారానికి రెండుసార్లు ఫోన్ చేసి ఫాలో అప్ చేయాలి**

**ప్రభుత్వ పాఠశాలల పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, నవంబర్ 27, ప్రభాతవార్త**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులు పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాఠశాలల హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ. లతో సమీక్షించారు. పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల ఖాళీలు ఏర్పడ్డాయా, విద్యార్థుల హాజరు, పేరెంట్ టీచర్స్ మీటింగ్, నాలెడ్జ్ బుక్ లెట్, మిడ్ డే మిల్, సైన్స్ ఫెయిర్, న్యూట్రీ గార్డెన్, 10వ తరగతి పరీక్షలు, తదితర అంశాలపై మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో 10వ తరగతి పరీక్షలు చాలా కీలకమని, ఇక్కడ ఫెయిల్ అయిన విద్యార్థులు చదువు నిలిపి వేసే ప్రమాదం ఉందని, కావున వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వారం రోజులలో బాగా చదివే పిల్లలు ఏ కేటగిరి, యావరేజ్ పిల్లలను బీ కేటగిరీ, ఫెయిల్ అవుతారు అనుకునే పిల్లలను సి కేటగిరీ గా విభజించాలని అన్నారు. బీ క్యాటగిరి పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు పరిశీలించి, అందులో వారికి అవసరమైన అదనపు శిక్షణ అందించాలని అన్నారు. సి కేటగిరీ పిల్లలకు ముఖ్యమైన పాఠ్యాంశాలు అనేకసార్లు బోధిస్తూ పాస్ అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని అన్నారు. ప్రతి క్యాటగిరి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులకు పరీక్షలు అలవాటు అయ్యే విధంగా వీలైనంత వరకు ఎక్కువ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. సీ కేటగిరీ విద్యార్థులకు ఇప్పటి నుంచి గతంలో పరీక్షలలో అనేకమార్లు వచ్చిన ప్రశ్నలు, పాఠ్యాంశాలు బోధిస్తూ వారానికి రెండు రోజులు పరీక్షలు పెట్టాలని అన్నారు. చదువులో వెనుకబడిన సి క్యాటగిరి విద్యార్థుల తల్లిదండ్రులకు వారానికి 2 సార్లు ఫోన్ చేస్తూ పిల్లలను ఇంట్లో కూడా కొంత సమయం చదివించాలని, చదివే వాతావరణం ఇంట్లో కల్పించాలని, నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు కౌన్సెలింగ్ చేయాలనీ అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఆ సమయంలో వారికి మంచి పౌష్టికాహారం అందించాలని, దీనికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల కోసం జనవరి నెలలో ఒక మోటివేషన్ సెషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులకు ఏదైనా సలహాలు, సూచనలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతి చదివే విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నామని, 16 పాఠశాలల్లో అమలు చేశామని అన్నారు. 16 పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చాయని, మిగిలిన ఉన్నత పాఠశాలలో సైతం స్పోకెన్ ఇంగ్లీష్ విద్యార్థులకు నేర్పే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ ద్వారా వచ్చే మార్పు ఇతర శాఖల ద్వారా సాధ్యం కాదని, మన పై అత్యధిక బాధ్యత ఉంటుందని, దీనినీ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డా. శ్రీజ మాట్లాడుతూ, పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు ఏదైనా కారణం చేత సెలవు లో ఉంటే మండల పరిధిలో డిప్యూటేషన్ విధులు కేటాయించి ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థుల హాజరు అంశాన్ని ప్రతి వారం మండల విద్యా శాఖ అధికారి రివ్యూ చేయాలని, తక్కువ హాజరు ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్ ఏర్పాటుకు వీలుగా అవసరమైన కూరగాయల మొక్కలు, మెడిసినల్ మొక్కలు గ్రామాలలోని నర్సరీలో పెంచేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అభ్యాస దీపికలతో పాటు విద్యార్థులకు మరింత సమాచారం అందించేందుకు ఖమ్మం నాలెడ్జ్ బుక్ లెట్ తయారు చేస్తున్నామని, మండలాలలో ఒక్కో సబ్జెక్ట్ నుంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఈ బుక్లెట్ రూపొందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం పర్యవేక్షణకు ప్రతిరోజు ఒక్క ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలని, పిల్లల భోజనం నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎం.ఈ.ఓ లు, హెడ్మాస్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని సర్వర్..

**నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు**

**సర్కారుకు రూ. కోటికి పైగా నష్టం**

**ఆగిపోయిన కోట్లాది రూపాయల లావాదేవీలు**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

రిజిస్ట్రేషన్లకు సంబంధించి లాగిన్ అయ్యే ఇంటర్నెట్ బుధవారం పనిచేయలేదు .సర్వర్ డౌన్ కావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాల్లోనూ రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఒకరోజు మొత్తం పూర్తిస్థాయిలో సర్వర్ పనిచేయకపోవడం దాదాపు ఇదే మొదటి సారి అని పలువురు పేర్కొంటున్నారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి స్టాంపు డ్యూటీ రూపంలో వచ్చే ఆదాయం సుమారు కోటి రూపాయలకు పైగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే రిజిస్ట్రేషన్ ల ద్వారా జరగాల్సిన వందలాది కోట్ల రూపాయల లావాదేవీలు బుధవారం పూర్తిగా నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ లతో పాటుగా బ్యాంకింగ్ లావాదేవీలు కూడా సర్వర్ పని చేయకపోవడంతో దాదాపు సరిగా జరగలేదు.




వివిధ భూములు ఇండ్ల స్థలాలు ,ఇండ్లు ఇలా రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చిన వందలాదిమంది వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి కార్యాలయ సమయం ముగిసిపోయే వరకు ఇకనైనా సర్వర్ పని చేస్తుందేమో అని ఎదురు చూసి చూసి సర్వర్ పని చేయకపోవడంతో వెళ్లిపోయారు. అదేవిధంగా వివిధ రిజిస్ట్రేషన్ ల కోసం స్టాంపులు విక్రయించే వెండర్లు కూడా సర్వర్ పని చేయకపోవడంతో స్టాంపులు విక్రయించే పరిస్థితి లేక వారు కూడా, సాయంత్రం వరకు ఎదురు చూశారు. ఇలా అప్పుడప్పుడు సాంకేతిక కారణాలతో సర్వర్ డౌన్ కావడం, మళ్ళీ కొంత సేపటి తర్వాత తిరిగి పనిచేయడం వంటివి జరుగుతూనే ఉంటాయి. కానీ బుధవారం మాత్రం పూర్తిగా ఒక రోజంతా పనిచేయక పోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. సాంకేతిక లోపం ఏర్పడినప్పుడు దాన్ని కనీసం కొన్ని గంటల్లోనైనా సరిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# సమిష్టికృషితో లక్ష్యసాధన

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(పీపీ అండ్ (పా)) వెంకటేశ్వరరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27**



సింగరేణి సంస్థ నిర్ధేశించిన బొగ్గు లక్ష్యసాధన కోసం అధికారులు, కార్మికులు సమిష్టికృషితో పనిచేయాలని సింగరేణి డైరెక్టర్(పీపీ అండ్ (పా)) వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ-2, పీకేఓసీ-ఇ, మణుగూరుఓసీ గనులను సందర్శించి వ్యూపా యింట్ల ద్వారా క్వారీలో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ ను పరిశీలించారు. అనంతరం ఏరియా అధికా రులతో మాట్లాడుతూ.. సంస్థ నిర్ధేశించిన లక్ష్యా లను పక్కా ప్రణాళికతో అధిగమిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీకేఓసీ పీవో టి.లక్ష్మిప తిగౌడ్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, కేపీయూజీ ఏజెంట్ వీరభద్రరావు, ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, బైరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సురేష్, వీరభద్రుడు, రమణా ౨ొడ్డి, రాజేశ్వరరావు, సీహెచ్ శ్రీనివాస్, కె.శ్రీని వాస్ పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



# పోటు ప్రసాద్ భౌతిక కాయానికి కాంగ్రెస్ నేతల నివాళులు

**ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 27 ప్రభాతవార్త**

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ భౌతికకాయానికి జిల్లా కాంగ్రెస్ నేతలు నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వడ్డే బోయిన నరసింహారావు, దీపక్ చౌదరి, ఎరగాళ్ల హనుమంతురావు, దుబ్బల నరేష్, కోటేశ్వరరావు, బెల్లంకొండ వాసు, సాయి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీలలో రెజోనెన్స్ విద్యార్థికి బంగారు పతకం

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 27, ప్రభాత వార్త:**



మహబూబాబాద్ జిల్లాలోని జెడ్.పి.హెచ్.ఎస్ కల్వాల స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్బాల్ పోటీలలో రెజొనెన్స్ కాలేజి విద్యార్థి కొత్తపల్లి వినయ్ కుమార్ బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా రెజొనెన్స్ కాలేజి డైరెక్టర్స్ ఆర్వీ నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్ మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థి నెట్బాల్ పోటీలో బంగారు పతకం సాధించడం అభినందనీయమని, కాలేజి విద్యార్థులు కేవలం చదువుల్లోనే గాకుండా అన్ని రంగాలలో విద్యార్థులను ముందంజలో ఉంచడంలో రెజొనెన్స్ జూనియర్ కాలేజి ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెజొనెన్స్ కాలేజి ప్రిన్సిపాల్ వి. సతీష్ , భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో డైట్ సప్లై కోసం టెండర్‌లు దాఖలు చేయాలి

**ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్**

**డిసెంబర్ 9లోగా టెండర్ ఫారాలు దాఖలు చేయాలి**

**ఖమ్మం, నవంబర్ 27, ప్రభాతవార్త**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మం నందు రెండు సంవత్సరాల పాటు ఇన్ పేషెంట్, డ్యూటీ డాక్టర్స్, థెరప్టిక్ పేషెంట్లకు అవసరమగు భోజన వసతి (డైట్ సప్లై) చేయుటకు టెండర్లు కోరుతున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల ఏజెన్సీలు టెండర్ ఫారం కొరకు పదివేల రూపాయల విలువగల డిమాండ్ డ్రాఫ్ట్ ను మెడికల్ సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, ఖమ్మం పేరునా తీసి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఖమ్మం కార్యాలయం నుండి డిసెంబర్ 6 వరకు టెండర్ ఫారం పొంది, డిసెంబర్ 9లోగా సమర్పించాలని సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మణుగూరు మండలం అశోక్‌నగర్‌లోని సీఎస్ఐ సెంట్‌జాన్స్ చర్చ్ నందు మయ్యా శ్రీనివాసరావు–దేవకరుణల కుమారుడు యశస్వీ–బింధుప్రియదర్శిని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలువేసి ఆశీర్వదించారు. అనంతరం నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, రహీంపాష, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అసైన్‌మెంట్ భూములకు పట్టాలు జారీ చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు పోట్లపల్లి గ్రామరైతుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును పినపాక మండలం పోట్లపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన రైతులు కలిసి అసైన్‌మెంటు భూములకు పట్టాలు జారీచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోలెం కళ్యాణి, తోలెం కృష్ణ, మద్దెల సమ్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలకు దూరంగా ఉండాలి

**- మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్**

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27 :

మణుగూరు బీసీ గురుకుల పాఠశాలలో ఎయిడ్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ సదస్సులో పాల్గొని బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, బాల్యవివాహాల నిర్మూలణలో భాగంగా ఎయిడ్ స్వచ్ఛందసంస్థ చేస్తున్న అవగామన కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి బ్లాస్టింగ్‌లతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి**

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరుఓపెన్‌కాస్ట్ గని నందు జరుగుతున్న బ్లాస్టింగ్‌ల వలన పక్కన ఉన్న గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన బుధవారం విఠల్‌రావునగర్ గ్రామంలో జరిగిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బ్లాస్టింగ్‌ల వలన మణుగూరు, విఠల్‌రావునగర్, రాజుపేట, పీకే-1 సెంటర్ ప్రాంతాల్లో అనేక ఇండ్లు దెబ్బతిన్నాయని, దుమ్మూధూళి విపరీతంగా వస్తుండడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, ఎన్నోసార్లు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు ఈ గ్రామాలపైన ప్రత్యేక దృష్టిపెట్టి హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేయడంతో పాటు దుమ్మూధూళి నివారణకు బ్లాస్టింగ్‌ల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మహిళాసమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, కోటి, రాములు, వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వితరణ

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27 :




మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ నల్గొండ జిల్లా డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ మదన్‌మోహన్ రేపాల మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీ హైస్కూలు విద్యార్థులకు రూ.25వేల విలువగల క్రీడాసామాగ్రిని వితరణగా అందజేసినట్లు బుధవారం తెలిపారు. మణుగూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నల్లగట్ల సత్యప్రకాష్, చార్టర్డ్‌ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, మీరాహుస్సేన్, తారా ప్రసాద్, చంద్రమోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్లకు టైమ్‌బాండ్ ప్రమోషన్ పాలసీ అమలుచేయాలి

**- సింగరేణి డైరెక్టర్(పీపీ అండ్ (పా))కు ఈపీ ఆపరేటర్ల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27 :



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లకు టైమ్‌బాండ్ ప్రమోషన్ పాలసీ అమలుచేయాలని కోరుతూ బుధవారం మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ డైరెక్టర్(పీపీ అండ్ (పా)) వెంకటేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈపీ ఆపరేటర్ల నాయకులు సాసర్‌పాష, పాపారావు, పూనెం కాంతారావు, రవిశంకర్, హరిప్రసాద్, వేణు, రాకేష్, నరేష్, శేఖర్, క్రాంతికుమార్, అనిల్, మల్లేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశం

అశ్వాపురం, నవంబర్ 27, ప్రభాతవార్త.



మండల మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశం బుధవారం మండల ఉపాధ్యక్షుడు కాసరబాధ రాముల ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ సమావేశం లో మండల అద్యక్షుడు కమటం వేంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘ జమ ఖర్చులను సభ్యులకు వివరించారు. కుల సర్టిఫికెట్లు,2025 సంఘం క్యాలెండర్ లకు సంబంధించి ఏకగ్రీవ తీర్మానం చేసి, భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు ఊసా అనిల్, కమటం సురేష్,నరేష్,తోట నర్సయ్య, రాగం మల్లయ్య,ఆవుల రవి,పడిదం శ్రీను,కోసూరి సతీష్ పాల్గొన్నారు

## ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన సేవలు అందించాలి

**సమగ్ర కుటుంబ సర్వే సమాచారం తప్పులు లేకుండా నమోదు చేయాలి**

**ఐటిడిఏ పి ఓ రాహుల్**

పినపాక ప్రభాతవార్త, నవంబర్ 27.



ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన సేవలు అందించాలని ఐటిడిఏ పి ఓ బి రాహుల్ వైద్యులకు సూచిం చారు. మండలంలో బుధవారం పర్యటించిన ఆయన మండల కేంద్రంలో రైతు వేదికలో జరుగుతున్న సమాచార నమోదు ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు.సమగ్ర కుటుంబ సర్వేలో సమాచారం నమోదు ప్రక్రియ కీలకమని, నమోదు చేసేటప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని ఐటిడిఏ పిఓ రాహుల్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 30వ తేదీలోపు నమోదు ప్రక్రియ పూర్తి అయ్యే దిశగా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ పి ఓ ప్రభుత్వ ఆసుపత్రులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు,రోగులకు మెరుగైన వైద్య సేవలను వైద్యసిబ్బంది అందించాలని వైద్యురాలు దుర్గాభవానికి సూచించారు.ఆదివాసి గిరిజన గ్రామాలలో వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గు,డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి స్థానికంగా ఉంటూ గిరిజనులకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే రోగుల పట్ల ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల మర్యాద పూర్వకంగా ఉంటూ వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యాశాలలో పలు రిజిష్టర్‌లను అయన పరిశీలించి,మందుల నిల్వలను,వాటికి సంబందించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపిస్తున్న శాంపిల్స్,విష జ్వరాలు,డెంగ్యూ, మలేరియా కేసులపై ఆరా తీశారు.ప్రతి రోజు ఎంత మంది రోగులు వస్తున్నారు,వారికి వైద్యసేవలు,వైద్య పరీక్షలు ఎలా అందిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడివో రామ కృష్ణ, తాసిల్దార్ అద్దంకి నరేష్,ఎంపిఓ వెంకటేశ్వరరావు,వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేత

అశ్వాపురం నవంబర్ 27, ప్రభాతవార్త.

లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం ఆధ్వర్యంలో బుధవారం పి ఎం జె ఎఫ్ లయన్ రేపాక మదన్మోహన్ యూత్ ఎంపవర్మెంట్ అండ్ ట్రైనింగ్స్ చైర్ పర్సన్ చేతుల మీదుగా మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సింగం శ్రీధర్, ప్రధానోపాధ్యాయుడు గోపీ వరప్రసాద్,లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో ఐటీడీఏలో పనిచేస్తున్న తెలుగు, హిందీ, పీఈటీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న 375 మందిని అప్‌గ్రేడ్ చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు బుధవారం ఆయనను కలిసిన ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూకర రాంబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యంపీ నాయక్, మాలోతు ప్రతాప్‌సింగ్ వినతి పత్రం అందజేసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలోని ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేశారని ఇతే తరహాలో ఐటీడీఏ పరిధిలోని ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖలో కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు మినిమం టైమ్‌స్కేల్ కల్పించాలని, బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. వసతి గృహాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు వేతనాలు అందక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే వేతనాలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల అప్‌గ్రేడ్ , సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఎస్ సర్వారం సీఆర్‌టీ బి.వీరు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## 15వేల మందులు పట్టివేత

టేకులపల్లి, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని బోమ్మనపల్లి గ్రామంలో ఓ ఆర్ఎంపీ క్లినిక్‌ను మంగళవారం తనిఖీ చేయగా 25 రకాల మందులను పట్టుకున్నట్లు జిల్లా ఔషధ అధికారి సిహెచ్ సంపత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ... ఈ మందులు విలువ 15వేలు ఉంటుందని, ఉమ్మడి జిల్లా ఔషద నియంత్రణ సహయ సంచాలకురాలు పర్యవేక్షణలో జప్తు చేసి మందులను కోర్టులో ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా మందులను విక్రయం నేరమని, లైసెన్స్ లేకుండా ఎటువంటి మందులను అమ్మకుడదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించినచో డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం క్రింద కేసులు చేయబడుతాయని హెచ్చరించారు.

## ఇల్లందు ఏరియాకు కేవోసీ తలమానికం: జీఎం



టేకులపల్లి,ప్రభాతవార్త:
ఇల్లందు ఏరియాకు కోయగూడెం ఉపరితలగని తలమానికంగా నిలుస్తుందని ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. ఈ నెలలో పథవి విరమణ చేయనున్న ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్‌కు కోయగూడెం ఉపరితలగనిలో ఆత్మీయ సన్మాన సభను బుధవారం నిర్వహించారు.ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఉపరితలగనిలో ఉద్యోగులు క్రమశిక్షణతో రక్షణ సూత్రలను పాటిస్తూ సంస్థ నిర్ధేశించిన లక్ష్యాలను గడువుకు ముందే చేధించడంలో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. కేవోసీలో అధికారులు కార్మికులు సమన్వయంలో పనిచేస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను అధికగమిస్తున్న తీరు అభినందనీయమని జీఎం అన్నారు.ఇదే తీరును భవిషత్తులో కూడా కనపరుస్తూ ఇల్లందు ఏరియాకు మంచి పేరును తీసుకోనిరావలని కోరారు. కేవోసీ అధికారులు, ఉద్యోగులు యూనియన్ నాయకులు జీఎంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ అధికారి మోహన్‌రావు, గని మేనేజర్ సౌరబ్, సుమన్ ప్రాజెక్ట్, ఇంజనీర్ శివ, శంకర్ యూనియన్ నాయకులు కొంగర వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, అశోక్, పాల్గొన్నారు.

## ములుగు మహాసభలను జయప్రదం చేయండి



గుండాల, ప్రభాతవార్త:
డిశంబర్ 22,23 తేదీలలో ములుగులో జరిగే 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం సంఘం గుండాల మండల అధ్యక్షుడు గోవింద నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన చట్టాలను ఉల్లంఘించి గిరిజనేతరులు విచ్చలవిడిగా ఇంటి స్థలాలు, అమ్మకం, కొనుగోలు సాగిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని పార్టీల అండదండలతో కొనసాగిస్తున్నారని అన్నారు. గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా చేస్తున్న రియల్‌ఎస్టేట్ వ్యాపారులపై ఎల్‌టీఆర్ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో గిరిజనేలరులను తొలగించాలని పీసా చట్టన్ని అమలు చేస్తూ ఇందిరమ్మ లబ్ధి దారులను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులో జరిగే 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మండల కమిటీలు, జిల్లా కమిటీలు అధిక సంఖ్యలో ఆదివాసీ ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం బాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు దుగ్గరపు వీరభద్రమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ నాయకులు పూనెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



గుండాల, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని వెంటనే అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శిక రవి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో పీవైఎల్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చింతా మోహన్ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో వక్తలు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చి పూర్తిగా విస్మరించిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో డిగ్రీలు చేసి యువత ఉద్యోగాలు రాక పెడదోవ పడుతున్నారని అన్నారు. డ్రగ్స్, మద్యం వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని దీనికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరారు. నిరుద్యోగుల పక్షాన దశలవారీ ఆందోళన చేపడుతామని అవసరమైతే అసెంబ్లీని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వాంకుడోత్ మోతీలాల్, జోగకృష్ణ, తాటి రమేశ్, ఎనగంటి లాజర్, మోకాళ్ల శేఖర్, కొడెం రవి తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే సతీమణిని కలిసిన పిడమర్తి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మిని తెలంగాణ తొలి మాజీ ఎస్సీ కార్పోరేష్ ఛైర్మెన్ పిడమర్తి రవి పరామర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని హైదర్‌గూడలోని పాత ఎమ్మెల్యే క్వార్లర్స్‌లో ఆమెను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా అనారోగ్యం నుంచి కొలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ పులిగళ్ల మాధవరావు, జనగం కోటేశ్వర్‌రావు, నాయకులు నున్న రామకృష్ణ, ములుగునూరి రమేశ్‌గౌడ్, సీహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## జేకే కార్మికవాడలో నీటికష్టాలు తీర్చిన జీఎం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
గత కొంత కాలంగా జేకే కార్మిక వాడలో కార్మికవాడ ప్రజలు పడుతున్న నీటి కష్టాలను జీఎం ఆనంద్ ప్రత్యేక చొరవచూపి తాగునీటి కష్టాలను తీర్చారని కార్మిక వాడ మహిళలు అన్నారు. బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో జీఎం ఆనంద్‌ను మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ జేకే కార్మికవాడలో తాగు నీటికి ఇబ్బంది పడేవాళ్లమని జీఎం ప్రత్యేక చొరవచూపి 1.5కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ఏర్పాటు చేశారన్నారు. జేకే కార్మిక కుటుంబాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. జీఎంను సన్మానించిన వారిలో గోచికొండ శ్రీదేవి, చోటి, బీ.సీత, భారతి, సల్మా, అనిత పాల్గొన్నారు.

## సేవా అధ్యక్షురాలిని సన్మానించిన సేవా సభ్యులు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
సింగరేణి ఇల్లెందు ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మిఆనంద్‌ను ఏరియా సేవా సమితి సభ్యులు, శిక్షకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జేకే సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి మాట్లాడారు. ఏరియాలోని ఉద్యోగుల మహిళలకు, మాజీ కార్మిక కుటుంబాల యువతులకు స్వయం ఉపాధి కల్పించేలా మగ్గం, టైలరింగ్, బ్యూటీషియన్‌లలో శిక్షణలు ఇప్పించారని తెలిపారు. సేవా సమితి ఆధ్వర్యంలో అవసరమైన సామాగ్రిని ముడిసరుకు అందించి శిక్షణకు ఎంతో సహకరించారని తెలిపారు. సుమారు 175 మంది స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని సేవా అధ్యక్షురాలు పరిసర ప్రాంత ప్రజలకు సైతం ఎంతో చేయూత నందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, సేవా సెక్రటరీ సులక్షణ, సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.



## కన్నాయిగూడెం భూ సమస్యను పరిష్కరించాలి



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త:*
మండలంలోని కన్నాయగూడెం గిరిజనుల భూ సమస్యను ఐటిడిఎ వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె పుల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సుందరయ్యభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కన్నాయగూడెంలో 1996కు పూర్వం పట్టాలు ఉండి గిరిజనులకు చెందిన 8వేల ఎకరాలు సాగులో ఉన్నప్పటికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి అమలు చేసి అక్కడ గిరిజనులకు అన్యాయం చేసిందని వాపోయారు. ఈవిషయంపై తక్షణమే గిరిజన సంక్షేమ శాఖ దృష్టి సారించి వారికి పట్టాలు ఇవ్వాలని, నియోజకవర్గంలో 1/70 పటిష్టంగా అమలు చేయాలని, పోడు సేద్యంలో ఉన్న అర్హులైన పేదలందరికి పట్టాలు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ కార్యదర్శి బి చిరంజీవి, నూతన కార్యదర్శి సోడెం ప్రసాద్, వెంకటేశ్వరావు, శ్రీను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.6.50లక్షల ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



*దమ్మపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:*
నిరుపేద కుటుంబానికి వైద్యం నిమిత్తం ప్రభుత్వం నుండి మంజూరి చేపించిన రూ.6.50లక్షల ఎల్ఓసి చెక్కును అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. దమ్మపేటబంజారా కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బి ఏసు కుమార్తె కాత్యాయని వినికిడిలోపంతో బాధపడుతుంది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న జారె అత్యవర వైద్యం కోసం హైదరాబాద్ పంపించగా చికిత్స కోసం రూ.6.50లక్షలు అవసరం అవ్వగా వారి ఆర్థిక పరిస్థితిని గమనించి సర్జరీ కోసం అయ్యే పూర్తి మొత్తాన్ని ప్రభుత్వం నుండి ఎల్ఓసి మంజూరి చేపించి అట్టి చెక్కును కుటుంబ సభ్యులకు జారె అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతున్నా రహదారి మరమ్మత్తులు చేపట్టరా ..? -బీఆర్ఎస్

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*
భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల వద్ద ఆర్ అండ్ బీ రహదారి శిథిలావస్థకు చేరి అనేకమంది వాహనదారుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోరా అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. బుధవారం దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కణితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డీ.జానిపాషాలు శిథిలావస్థకు చేరి గుంటలుగా ఏర్పడ్డ రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధినికి గాలికి వదిలేసిందని, ముఖ్యంగా భద్రాచలం – చర్ల ప్రధాన రహదారిపై నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించి అనేక ప్రమాదాలు జరుగుతున్నా ... అధికారులకు పట్టింపులేదని వారు దుయ్యబట్టారు. రహదారి మరమ్మత్తులు చేపట్టకపోతే టీఆర్ఎస్ పార్టీ తరుపున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బొల్లి వెంకట్‌రావు, దామెర్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ భూక్యా చందు, రావులపల్లి పృద్వీ, నోముల రామిరెడ్డి, వాగె కృష్ణ, కుమ్మరికుంట సూర్య, జిలకర్ర గంగరాజు, మారెళ్ల కిరణ్, బానోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దీపకము పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉపాధ్యాయులు రూపొందించిన ఉద్దీపకము అనే పుస్తకాన్ని బుధవారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. భద్రాచలం ఐటడిఎ పిఓ సహకారంతో ఉపాధ్యాయులు ఈ పుస్తకాన్ని రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమం, జిపి పాఠశాలల్లో చదువుతున్న 3 నుండి 5 తరగతుల విద్యార్థులకు ఆంగ్లభాషలో అంతరాన్ని తగ్గించడానికి 60రోజుల పాటు విద్యార్థి వర్క్‌బుక్‌ను తయారు చేయడాన్ని తాను సంతోషిస్తున్నానని అన్నారు. భాష అనేది జ్ఞానం, సృజనాత్మకత మరియు అనుసంధానానికి తలుపులు తెరిచే శక్తివంతమైన సాధనం అని తెలిపారు. ఇంగ్లీష్‌పై పట్టు సాధించడం విద్య పనితీరును మెరుగు పరచడమే కాకుండా పెరుగుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో ఆత్మవిశ్వాసంతో వ్యక్తీకరించడానికి శక్తినిస్తుందని అన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం ముఖ్యంగా గణితం, ఆంగ్లం, నాణ్యమైన ఫలితాల ఓసం ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని ఈ కొత్త పుస్తకాన్ని విద్యార్థులకు అందించడం సంతోషకరం అని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదవడం, రాయడం, మాట్లాడటం, వినడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో విద్యార్థుల భవిష్యత్ అభ్యాసానికి బలమైన పునాదిని నిర్మించేలా చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎటిడిఓ చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ బొలిగోపాల్‌రావు, ఎఎస్ఓ వెంకట నారాయణ, హెచ్ఎం శారద, పిఇటి నాగమణి, పిడి వెంకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వహణలో సమయపాలన పాటించాలి

## ఉపాధ్యాయులకు ఎంఇఓ సూచన



*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త:*
పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఎంఇఓ ప్రసాదరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక బాలికల హైస్కూల్‌లో మండలంలోని హెచ్ఎంలతో సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పిఎఫ్, ఎంఎస్ పాస్‌వార్డ్ హెచ్ఎంల వద్దనే ఉండాలని ఎవ్వరికి ఇవ్వరాదన్నారు. డిసెంబర్ 1వ తేదీలోపుగా యుడైస్‌లో ఆధార్ నెంబర్‌లోని విద్యార్థుల ఆధార్‌లు నమోదు చేయాలని, ప్రతీరోజు ఉదయం 10,30కల్లా ఎండిఓ యాప్‌లో హాజరు నమోదు చేయాలన్నారు. అనంతరం కాంప్లెక్స్ హెచ ఎం హరిత మాట్లాడుతూ ఎండిఎం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అసత్యం వహించరాదని, వర్క్‌బుక్‌లో కరెక్షన్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, షాహీనా భేగం, వెంకయ్య, వీరేశ్వరావు పలు పాఠశాలల హెచ్ఎంలు, సిఆర్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## రహదారిపై రక్షణ చర్యలు చేపట్టండి

*దమ్మపేట, ఏజెన్సీ, నవంబర్ 27 ప్రభాత వార్త :*



మండల పరిధిలోని ముష్టిబండ గ్రామం నుండి అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీకి వెళ్లే రహదారి పూర్తిగా చెత్తతో మూసుకుపోయింది. ఈ రహదారిలో పామాయిల్ ఫ్యాక్టరీ కి పామాయిల్ గెలలు లోడుతో నిత్యం ట్రాక్టర్లు, లారీలు, భారీ వాహనాలు నడుస్తూ ఉంటాయి. ఈ రహదారిపై ప్రయాణించే వారికి ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ రహదారిపై సంబంధిత అధికారులు చెత్తను తొలగించి రక్షణ చర్యలు చేపట్టాలని అప్పారావుపేట ,ముష్టిబండ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## దీక్ష దీవస్ విజయవంతం చేయండి

*మ్మపేట ,ఏజెన్సీ ,నవంబర్ 27 ప్రభాతవార్త :*



ఈనెల 27వ తేదీ కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యాయంగా 2009 నవంబర్ 29న కరీంనగర్ అలుగునూరులో అమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజని అరెస్టు చేసి నిర్బంధించిన 11 రోజులు తెలంగాణ కోసం పోరాడి తెలంగాణ ప్రకటన చేయించిన ఉద్యమ వీరుడు కేసీఆర్ అని దీక్ష చేసిన రోజుని మరొక్కసారి తెలంగాణ ప్రజలకు గుర్తు చేస్తూ దీక్ష దేవస్ గా బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కొత్తగూడెం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి మహిళల రాస్తారోకో

## న్యాయంచేయాలంటూ మహిళ ఆత్మహత్యాయత్నం





*దమ్మపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:*
దమ్మపేట పోలీస్ స్టేషన్ ముందు మహిళలు బైఠాయించి రాస్తారోకో చేసిన సంఘటన బుధవారం జరిగింది. దీంతో స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మపేటకు చెందిన ఫాతిమాకు కొత్తగూడెంకు చెందిన అజ్మత్‌తో పదేళ్ళక్రితం వివాహం జరగ్గా కొన్నిరోజులుగా వారి ఇరువురి మధ్య గొడవలు నెలకొన్నాయి. దీంతో ఫాతిమా పుట్టింటికి రాగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో అత్తింటివారిపై ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు చేసి నెలరోజులు కావస్తున్నా పోలీస్‌లు పట్టించుకోవడం లేదని వారిపై కేసు నమోద చేయడం లేదంటూ బుధవారం స్థానిక స్టేషన్ ముందు ఆందోళన చేశారు. ఓ సందర్భంగా ఫాతిమా తల్లి మైబూ తన ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నంకు పాల్పడటంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాజకీయ నాయకుల ఒత్తిడితో మాకు న్యాయం జరగడం లేదని బాధితులు ఆరోపించారు. బాధితులతో మాట్లాడిన ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డి అత్తింటివారిపై కేసు నమోదు చేస్తానని చెప్పడంతో మహిళలు రాస్తారోకో విరమించారు.

## ఎస్ఎస్ కన్వెన్షన్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 27 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి చాతకొండ రోడ్‌లో నూతనంగా నిర్మించిన ఎస్ఎస్ కన్వెన్షన్‌ను రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆయన కన్వెన్షన్‌ను ప్రారంభించారు.



అధునాతన ఇంటరీయర్‌తో మహానగరాల్లో ఉండే కన్వెన్షన్ హాల్‌కు ధీటుగా ఎస్ఎస్ కన్వెన్షన్ నిలువనుందని, ఎంతో ఆకర్షణీయంగా నిర్మించారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ కన్వెన్షన్ అధినేత జేవీఎస్ చౌదరిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరరావు, కోనేరు చిన్ని, కొత్వాల శ్రీనివాసరావు, ఎడవల్లి కృష్ణ, ఊకంటి గోపాలరావు, పల్లపోతు వాసు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా భట్టు నాగేశ్వరరావు




**కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కామేపల్లి మండలం గరిదేపల్లి వాసి, మేడ్చల్ జిల్లా క్రియాశీలక సభ్యత్వ ఇన్‌చార్జ్ భట్టు నాగేశ్వరరావు టెలి కమ్యూనికేషన్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులైయ్యారు. ఈ మేరకు భారత ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావుకు చీఫ్ జనరల్ మేనేజర్ గంట రత్నకుమార్ అభినందనలు తెలిపారు. పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలవత్ మాట్లాడుతూ... గత 15సంవత్సరాల నుండి ఏఐబిఎస్ఎస్‌లో భారతీయ జనతా పార్టీలో విశేషమైన సమాజ సేవ చేసిన నాగేశ్వరరావు సేవలను పార్టీ గుర్తించినందుకు అభినందనలు తెలిపారు. ఏఐబిఎస్ఎస్ జాతీయ కోశాధికారి వెంకన్న మాట్లాడుతూ.... ఎంపీ ఈటెల రాజేందర్‌కు గిరిజన సమాజం పట్ల వారికి ఉన్న ప్రేమానురాగాలు మాటల్లో చెప్పలేనిదని అన్నారు. వారికి బంజారా సమాజం తరుపున కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టు రాంజీనాయక్, శంకర్ నాయక్, రమేష్ నాయక్, సైదా నాయక్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి

**కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హఠాన్మరణం పట్ల కామేపల్లి మండల సీపీఐ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవి, జిల్లా నాయకులు పుచ్చకాయల కృష్ణయాదవ్, సీనియర్ నాయకులు కేసగాని తిరపతయ్య, మండల నాయకులు షేక్ సలీం, పుచ్చకాయల శ్రీను బుధవారం తీవ్ర సంతాపంను తెలిపారు. పోటు ప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి శ్రామిక వర్గ పోరాటాలకు తీరని లోటని మండల నాయకులు పుచ్చకాయల వెంకటకృష్ణ, కోటయ్య, అమిరిబోయిన తిరపయ్య, వెంకటస్వామి, బండి శ్రీను, కన్నమాల వెంకటేశ్వర్లు అన్నారు.

## సిద్దార్థ ప్రైవేటు పాఠశాల అనుమతులపై విచారణ జరిపించాలి



**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 27 - ప్రభాతవార్త:**

స్థానిక లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల గ్రామంలో ఉన్న సిద్దార్థ ప్రైవేట్ పాఠశాలలో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, అర్హులైన ఉపాధ్యాయులు లేరని, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొందారని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు పలు సమస్యలు దృష్టికి తీసుకెళ్లగా పాఠశాలలో బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి అభిమన్యు, బి వీరభద్రం సర్వేలో గుర్తించిన అంశాలను మీడియాకు తెలియజేశారు. సిద్దార్థ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం పాఠశాలను ఆనుకొని ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఎన్వోసీ లేకుండానే, గతంలో పనిచేసిన ప్రతాపరెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి మరియు గతంలో పనిచేసిన మండల ఎంఈవో లు ఇద్దరూ ప్రైవేటు పాఠశాల యాజమాన్య ఆమ్యామ్యాలకు తలొగ్గి ప్రభుత్వ పాఠశాల నిర్వీర్యానికి కారకులయ్యారు. రేగళ్ళ ప్రధాన రహదారిపై రేగళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగానే సిద్దార్థ ప్రైవేట్ పాఠశాలను బుద్ద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. పాఠశాల ప్రారంభంలో కొన్నాళ్ళు ఎటువంటి అనుమతులు లేకుండానే నిర్వహించారు. పాఠశాలకు అనుమతి పొందేందుకు ఎదురుగా ఉన్న రేగళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఎన్వోసీ అవసరం ఉండగా అదేమీ అవసరం లేకుండానే గతంలో పనిచేసిన ఎంఈవో, డీఈవో లు తప్పుడు పద్ధతుల్లో అనుమతులిచ్చారు. తప్పుడు పద్ధతుల్లో అనుమతులు పొందిన పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు, లేదంటే పాఠశాల ఎదుట, మండల, జిల్లా విద్యాశాఖ అధికారుల కార్యాలయాల ఎదుట వరుస ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. దీనిపై సమగ్ర జరపాలనీ, లేదంటే స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## గుండెపోటుతో హీరోహోండా షోరూం అధినేత మచ్చ మృతి




**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 27 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు ఇల్లెందు, మణుగూరు పట్టణాల్లో ఉన్న రాజ్యలక్ష్మీ హీరో మోటార్స్ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త మచ్చ వెంకటేశ్వరరావు మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. అందరికి సుపరిచితులైన మచ్చ వెంకటేశ్వరరావు మృతి విషయం తెలుసుకున్న పట్టణ ప్రముఖులు, స్నేహితులు, బంధుమిత్రులు అందరూ ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు.

## కేజీబీవీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

### సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్

**కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:**

కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని, మినిమం బేసిక్ పే అమలు చేయాలని కోరుతూ టీఎస్ యుటీఎఫ్ ఆధ్వర్యంలో కామేపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మధ్యాహ్న భోజన సమయంలో మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు బుధవారం నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు, ఎం.నర్సింహారావు, స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి, జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రహదారి మార్గాన్ని శుభ్రం చేసిన డోలమైట్ యాజమాన్యం

**కారేపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త**



సింగరేణి మండలం మాదారం గ్రామంలో బుధవారం డోలమైట్ చెక్ పోస్ట్ మాదారం గ్రామంలోకి వెళ్లే రహదారి చెట్లతో రోడ్డుకు అల్లుకోపోగా డోలమైట్ యాజమాన్యం తొలగించారు. గ్ గ్రామంలోకి వెళ్లడానికి ప్రజలు పడుతున్న ఇబ్బంది విషయాన్ని మాదారం గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ భాగం నాగేశ్వరరావు రూప గార్ల దృష్టికి తీసుకు వెళ్ళగాతక్షణమే స్పందించి రహదారిని శుభ్ర పరిచారు. అదేవిధంగా మాదారం ప్రధాన రహదారి మార్గంలో వీధిలైట్లను కూడా ఏర్పాటు చేయాలని తెలుపగా యాజమాన్యం సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో తన్నీరు శేఖర్ తాళ్లూరి రాంబాబు గుర్రం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన గోడ పత్రిక ఆవిష్కర ణ



**కారేపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త**

కారేపల్లి లో మాలల సింహ గర్జన గోడ పత్రికను బుధవారం నేతలు ఆవిష్కరించారు. హైదరాబాదులో డిసెంబర్ ఒకటవ తేదీన జరిగే మాలల సింహగర్జనకు భారీ సంఖ్యలో మాలలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు సోమందల రాములు జిల్లా నాయకులు బిందె రమేష్ సోమందల నాగరాజు గ్రామ శాఖ అధ్యక్షులు మైప నరసయ్య భోగిళ్ల వెంకటేశ్వర్లు పొక్కిలి యుగంధర్ సోమందల వెంకటేశ్వర్లు పిట్టల నాగరాజు సోమందుల బాలకృష్ణ చెవుల చందు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శికి పలువురు నివాళి



**వైరా, నవంబర్27, ప్రభాతవార్త:**

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్ బుధవారం ఖమ్మం లకారం పార్క్ వద్ద వాకింగ్ చేస్తూ గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ శాసనసభ సభ్యురాలు బానోతు చంద్రావతి, సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, సీనియర్ జర్నలిస్ట్ పారుపల్లి కృష్ణారావు, సిపిఎం నాయకులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం సిపిఐ కార్యలయం వద్ద పోటు ప్రసాద్ భౌతికకాయం వదనద పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైరాలో సిపిఐ కార్యాలయం వద్ద పోటు ప్రసాద్ చిత్రపటానికి మండల కార్యదర్శి యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావుతో పాటు పలువురు సిపిఐ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి తీరని లోటు

*సత్తుపల్లి నవంబర్ 27 ప్రభాత వా ర్త.....*

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పేదల కోసం నిరంతరం పనిచేసిన కామ్రేడ్ పోటు ప్రసాద్ అకాల మరణం కమ్యూనిస్టు పార్టీకి పేద ప్రజలకు తీరని లోటు అని ఆయన ఆశయం కోసం పనిచేయటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు పోటు ప్రసాద్ పార్థివ దేహానికి ఖమ్మంలోని ఆయన స్వగృహంలో బుధవారంపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ తన తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలో ఉండి ఎర్రజెండా ఆశయాన్ని ముందుకు తీసుకు పోయిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ పోటు ప్రసాద్ అని విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసి దశల వారీగాఖమ్మం జిల్లా



కార్యదర్శిగా ఎదిగి అనేక పోరాటాలకు నాయకత్వం వహించి తను మరణించే వరకు కూడా కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాల కోసం సభ్యత్వాలు చేర్పింప కోసం నిర్విరామంగా కృషి చేయడం జరిగిందని ఆయన మృతి కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు పేద ప్రజలకు కార్మిక వర్గానికి తీరని లోటు అని ఆయన నడిచిన బాటలో నడుస్తామని సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కార్యక్రమాల యెబు. పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ కృష్ణవేణి కృష్ణ జ్యోతి శ్యామల ఇతర మండలాల నాయకులు రామలక్ష్మి షేక్ రంజాన్ బి లాల్ మహమ్మద్ పెనుబల్లి మండల కార్యదర్శి కమ్యూనియన్ సుధాకర్ కల్లూరు మండల కార్యదర్శి గ్రామాల దయాకర్ వేము రాంబాబు తల్లాడ మండల కార్యదర్శి రమేష్ సీనియర్ నాయకులు నల్లమోతు నరసింహారావు వెంకటేశ్వర్లు రాయప్ప సింగరేణి కార్మిక సంఘం నాయకులు సుధాకర్ నరసింహారావు భీమయ్య చారి ఖైత వెంకటేశ్వర్లు సూర్య ప్రకాష్ భరణి కిషోర్ వెంకటేశ్వరరావు అప్పారావు నరసింహారావు ఆర్టీసీ నాయకులు తిరుపతయ్య రాంబాబు మోలానా ఆటో యూనియన్ నాయకులు ఎస్కె యాకూబ్ షౌకత్ సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన అనేకమంది కార్యకర్తలు నివాళులర్పించారు

## రామారావుకు అభినందన లు వెల్లువ



*సత్తుపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీగా పనిచేస్తున్న నేలపాల రామారావుకు ఐఎన్ టి యు సి సెంట్రల్ కమిటీలో సెంట్రల్ సెక్రటరీ గా ఆ సంఘం గుర్తించి హోదా కల్పించడంతో రామారావుకు సింగరేణిలో అభినందనలు వెల్లువా కొనసాగుతుంది సెంట్రల్ సెక్రటరీ పోస్ట్ వచ్చినందుకు గాను జేవిఆర్ఓసి లోని పంప్ ఎలక్ట్రికల్ సెక్షన్ రాజు ఆధ్వర్యంలో పంప్ ఎలక్ట్రికల్ సెక్షన్ ఉద్యోగులు బుధవారం రామారావు ఘనంగా సన్మానం చేశారు. ఈ యొక్క సన్మానం చేసినందుకు గాను పంప్ ఎలక్ట్రికల్ సెక్షన్ కార్మిక సోదరుల అందరికి రామారావు ధన్యవాదములు తెలియజేయండం జరిగింది. అలాగే నా పై నమ్మకం తో ఈ యొక్క సెంట్రల్ సెక్రటరీ పోస్ట్ వచ్చినందుకు గాను జనక్ ప్రసాద్ సెక్రటరీ జనరల్, మినిమమ్ వెజ్ బోర్డు మెంబర్, త్యాగరాజన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, ఆల్బర్ట్ జనరల్ సెక్రటరీ, రజాక్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కు రామారావుధన్యవాదములు తెలియజేయండం జరిగింది. ఈ యొక్క సన్మాన కార్యక్రమం లో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ నర్సింహారావు, ఐఎన్టీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటేశ్వరరావు, పంప్ ఎలక్ట్రికల్ సెక్షన్ ఉద్యోగులు మురళి కృష్ణ,తులసయ్య,రామమూర్తి, ఉప్పలయ్య, వెంకట్రావు, రాజు, విజయ్, సత్యనారాయణ, బాణాల వెంకటేశ్వర్లు, కృష్ణ, ముత్తారవు, వినయ్,రాము,రాజారామ్,సాల్లా శ్రీను, ఆవుల శ్రీను,. రాము,విజయభాస్కర్,సంజీవ్, సాత్విక్ పాల్గొన్నారు.

## జిన్నింగ్ మిల్లును తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్..



*తల్లాడ, నవంబర్ 27, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో సీసీఐ, వైరా మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సీసీఐ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని టన్నుల పత్తి కొనుగోలు చేశారనే వివరాలను బయ్యర్‌తో పాటు మార్కెట్ కమిటి కార్యదర్శి మోసిన్ సుల్తానాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించిననాటి నుండి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని, నిబంధనల ప్రకారమే తేమ శాతం చూసుకుని ప్రభుత్వం నిర్దేశించిన ధరకు పత్తి కొనుగోలు చేయాలని సాంకేతిక కారణాలుంటే త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూసుకోవాలని కోరారు.

## మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత



*తల్లాడ, నవంబర్ 27, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం మొక్కలను నాటాలని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏపిడి వెంకట పతి రాజుతో కలిసి మొక్కలు నాటిన అనంతరం వారు మాట్లాడుతూ మొక్కలు నాటటం ప్రతి ఒక్కరి బాధ్యత అనే నినాదంతో ప్రతి ఒక్కరు మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని కోరారు. గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది కూడా మొక్కలు పెంచే బాధ్యతను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయతీ కార్యదర్శి ఎన్. కృష్ణారావు, ఏపిఓ కోటయ్య, ఈసి షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయండి

### - సీసీఐ కేంద్రాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

*తల్లాడ, నవంబర్ 27, ప్రభాతవార్త*



సాంకేతిక కారణాలు చూపి సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న పత్తిని కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. బుధవారం సీసీఐ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కొందరు వెయింగ్ మిషన్ పనిచేయకపోవడంతో పత్తి కొనుగోలు చేయడం లేదని ఆరోపించగా ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో పాటు వైరా మార్కెటింగ్ కార్యదర్శికి ఫోన్ చేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని, మూడు రోజుల నుండి వే బ్రిడ్జి పనిచేయకపోకుండా ఉంటే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు.

# సత్తుపల్లి వార్త



**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## అంగన్వాడి కేంద్రాలు తనిఖీ చేసిన పిఓ



*సత్తుపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలంలోని కిష్టారం తురకల గూడెం గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలను ప్రాజెక్టు అధికారిని ఎన్ కనకదుర్గ బుధవారం తనిఖీ చేశారు అనంతరం కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషక పదార్థాలు వాటి వల్ల ఉపయోగాలు ఆరోగ్య విషయాలు గురించి పిఓ కనకదుర్గ తల్లులకు పిల్లలకు వివరించడం జరిగింది. అనంతరం కిష్టారం ప్రాథమిక పాఠశాల మరియు తురకలగూడం ప్రాథమిక పాఠశాలలో చిన్నారి ముచ్చట్ల కార్యక్రమంలో పిల్లలు ఆరోగ్య విషయాలు గురించి బాల్య వివాహాలు లింగ నిర్ధారణ అక్రమ రవాణా తదితర వాటిపై పిఓ కనకదుర్గ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ నవ్య శ్రీ ఎన్ స్రవంతి అంగన్వాడీ టీచర్లు హాజరైన వారిలో ఉన్నారు

## జిల్లా పంచాయతీ అధికారి పాఠశాలలో ఆకస్మిక తనిఖీ.



*వేంసూర్, నవంబర్ 27 ప్రభాతవార్త.*

వేంసూర్ మండలంలోని వేంసూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం రోజు ఎంపీఓ ఆషాలత ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా మధ్యాహ్న భోజనం వంట గదిని పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. వంట సామాగ్రి స్టాక్ ను పరిశీలించారు, మరియు మరుగుదొడ్ల సౌకర్యాన్ని పరిశీలించారు,అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు, మరియు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులలో పోటీ తత్వం పెంపొందేలా తగు సలహాలు సూచనలు అందించారు. మరియు భవిష్యత్తు లో జరగబోయే పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలో మార్గదర్శనం చేశారు.ఇట్టి ఆకస్మిక తనిఖీలో జిల్లా పంచాయతీ అధికారి,ఇన్చార్జి డివిజనల్ పంచాయతీ అధికారి, ఇన్చార్జి ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు,ఎంపీఓ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాతగంగారం గ్రామంలో దుప్పట్లు పంపిణీ

*ములకలపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాతగంగారం గ్రామంలో గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు తుమ్మల అనుచరుడు అడపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పాతగంగారం గ్రామంలోని 100 మంది గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విపరీతమైన చలితీవ్రత నేపథ్యంలో గిరిజనులకు ఉపయోగ పడే విధంగా దుప్పట్లు పంపినీ చేయడం పట్ల గ్రామ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాడె లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు వాడె శేషగిరి, సున్నం నాగేష్, చాప వెంకటేష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదోళ్ల రాజ్యం..

## త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు.. జీళ్లచెరువులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పొంగులేటి



కూసుమంచి, నవంబర్ 27 (ప్రభాతవార్త)

: ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదోళ్ల రాజ్యం అని రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జీళ్లచెరువులో సీసీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం వస్తేనే బాధలు పోతాయని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, వారి ఆశలు అడియాశలు కాకుండా నేడు పరిపాలన సాగుతుందని గుర్తుచేశారు. అందులో భాగంగానే నేడు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశామని, సన్నవడ్లకు క్వింటాకు రూ.5వందలు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఇవన్నీ ప్రజల దీవెనలతోనే అమలు చేస్తున్నామని అన్నారు. ఇంకా గ్రామాలలో మిగిలిన అభివృద్ధి పనులు సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఎలాగైతే ఆశీర్వదించి ఆదరించారో, భవిష్యత్తులో కూడా ప్రేమానురాగాలు ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా, ఎంతమందిని రెచ్చగొట్టినా ఇందిరమ్మ రాజ్యం పేదోళ్లకే అండగా ఉంటుందని, ప్రభుత్వం కూడా పేదోళ్లకే అండగా ఉంటుందని అలా ఉన్నంతకాలం ఎవరూ ఏమి చేయలేరని హితవుపలికారు. అనంతరం గ్రామంలో అంతర్గత సీసీ రహదారుల నిర్మాణ నిమిత్తం ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు, పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### -ఏఎంసి చైర్మన్ వెన్నపూసల వెల్లడి

నేలకొండపల్లి, నవంబర్ 27 (ప్రభాతవార్త):



దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు విలేకరులతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల లోనే రైతులు పండించిన ధాన్యంను అమ్ముకోవాలని ఆయన చెప్పారు. సన్నవడ్లకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా అందచేస్తున్న రూ.500లు బోనస్‌ను రైతులు పొందాలని ఆయన చెప్పారు. రైతులు పండించిన ధాన్యం ఉత్పత్తులను దళారులకు అమ్మి నష్టపోవద్దని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ రైతుపక్షపాతి ప్రభుత్వం..

కూసుమంచి, నవంబర్ 27 (ప్రభాతవార్త) :



తెలంగాణలో ప్రభుత్వం రైతుపాతి ప్రభుత్వం అని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని కూసుమంచి మండల మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య అన్నారు. బుధవారం ఆయన మండలకేంద్రంలో మాట్లాడుతూ తన నలభైఏండ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీ అన్నివేళలో రైతుల అభ్యున్నతే కోరిందని గుర్తుచేశారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్ననాడు రైతులకు రుణమాఫీ చేసి చూపించాదని, నేడు మరలా అదే ఒరవడితో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రూ.2లక్షల రుణమాఫీ పకడ్బందీగా అమలవుతుంని తెలిపారు. రైతులు నేడు సన్నవడ్లు క్వింటాకు రూ.5వందలు బోనస్‌గా ప్రభుత్వం అందిస్తుందని అది కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని అందుకు ప్రతిఒక్కరు కృతజ్ఞత తెలపాలన్నారు. రానున్న రోజులలో అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయాలు రాష్ట్ర ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి వ్యక్తపరుస్తుందన్నారు.

## శివాలయంలో సామూహిక వ్రతం..



కూసుమంచి, నవంబర్ 27 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలకేంద్రంలోని పురాతన శివాలయంలో బుధవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించినట్లు ఆలయ ఈవో కాముని శ్రీకాంత్ తెలిపారు. ఈ వ్రతంలో పలువురు జంటలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## 30న ప్రత్యేక సమావేశం : ఈవో

నవంబర్ 30న శనివారం శివాలయం ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు. ఈ సమావేశంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయం ఆదాయం, ఖర్చుల వివరములు గురించి, దేవాలయం అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాధు వీరప్రతాపరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి గ్రామపెద్దలు, ప్రజలు, పాత్రికేయులు, దాతలు హాజరై తమ సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు.

## వేము పెద్ద పొట్టేయ్య మృతిపట్ల మట్టా దయానంద్ సంతాపం



కల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ, సంజీవయ్య నగర్‌కు చెందిన వేము పెద్ద పొట్టేయ్య (స్వామిదాస్) మృతిచెందగా వారి పార్థీవదేహాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## పోటు ప్రసాద్ చిత్రపటానికి కార్మిక సంఘాల నివాళులు



కల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతిపట్ల మండల పరిధిలోని ఏఐటియూసి, సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం కల్లూరు ప్రభుత్వాసుపత్రి వద్ద కార్మికులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాలు నల్ల రిబ్బన్లతో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వేము రాంబాబు, దామాల దయాకర్‌రావులు మాట్లాడుతూ పోటు ప్రసాద్ సిపిఐ పార్టీలో పలు పదవులు నిర్వహించి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శిగా పలు పదవులు నిర్వహించారని, కార్మికులకు, పేద ప్రజలకు అండగా నిలిచారని వారి సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. వారి ఆశలు, ఆశయాలు, లక్ష్యాల సాధనకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు వంశీ, సత్యవతి, రాజశేఖర్, నాగమణి, మలేఖ, కమల, మల్లయ్య పాల్గొన్నారు.

## సీఎం, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం



కూసుమంచి, నవంబర్ 27 (ప్రభాతవార్త) :

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ధాన్యం క్వింటాళ్‌కు బోనస్ రూ.500లు వెంటనే చెల్లిస్తుండడంతో నాయకులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు. బుధవారం పాలేరు గ్రామానికి చెందిన రైతులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాలేరు ఐకేపీ సెంటర్‌నందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీకి వారు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు యడవెల్లి రాంరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్‌రెడ్డి, కిసాన్‌సెల్ బాదావత్ నరేష్, కొత్త పుల్లారెడ్డి, యడవల్లి పుల్లారెడ్డి, చాపల నరేష్, బత్తుల నరసయ్య, బండ్ల వెంకటరెడ్డి, బత్తుల ఉప్పయ్య, బత్తుల అంజయ్య, యడవల్లి ఉపేందర్‌రెడ్డి, బొజ్జ నర్సిరెడ్డి, గండ్ర సోమిరెడ్డి, పందిరి దామోదర్ రెడ్డి, యడవల్లి అనీల్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి

కూసుమంచి, నవంబర్ 27 (ప్రభాతవార్త) :

విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి మస్తాన్ అన్నారు. బుధవారం జేవీఆర్ కళాశాల ఎదుట నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11నెలలు కావస్తున్నా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లలో చదువుకుంటున్న విద్యార్థులకు ఇరుకు గదులలో, కిటికీలు కూడా సరిగా లేక చలికి ఇబ్బందులు పడుతున్నారని, కనీసం దుప్పట్లు కూడా అందించే పరిస్థితిలో ప్రభుత్వం చొరవ చూపక కుంటే ఎలా అని ప్రశ్నించారు. అద్దె భవనాలలో నడుపుతున్న కళాశాల పరిస్థితి ఇంకా దారుణంగా ఉందని దుయ్యబట్టారు. కార్పొరేట్ విద్యాసం స్థలకు ప్రభుత్వం కొమ్ము కాస్తుందని, అధిక ఫీజులు వసూల్ చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షల సమయం దగ్గరవుతుంటే రాష్ట్రంలో ప్రైవేటు యాజమాన్యాలు సంస్థలను బంద్‌పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తక్షణమే విద్యారంగ సమస్యలు అన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని యెడల పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు భాను, జీ గోపి, లోకేష్, సాయి, సతీష్, సాయిరాం, రాము, లోకేష్, మహేష్, పల్లవి, కీర్తన, మాధవి, విజయలక్ష్మి, కవిత త్రివేణి, జ్యోతి పాల్గొన్నారు.

# సమాజానికి చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుంది

### నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు విద్యార్థులు కృషి చేయాలి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



**రఘునాధపాలెం నవంబర్ 27 ప్రభాత వార్త**

సమాజంలో నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ సేవలు అందించే వారే శాశ్వతంగా నిలిచిపోతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం రఘునాధపాలెం మండలం వి. వెంకటాయ పాలెం గ్రామంలోని జహీర్ అహ్మద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన బోర్ వెల్, పైప్ లైన్, ఆర్. ఓ.ప్లాంట్ ను, 50 వేల విలువ గల కరెంట్ మోటర్ ను జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కుతుంబాక బసవ నారాయణ, కుతుంబాక కోటేశ్వరరావు స్నేహానికి జ్ఞాపకార్ధంగా పాఠశాలకు 3 లక్షల 50 వేల విలువచేసే ఆర్.ఓ. ప్లాంట్, బోర్ వెల్, పైప్ లైన్ ను కూతుంబాక మధు, 50 వేల రూపాయల కరెంట్ మోటర్ ను కూరాకుల నాగభూషణం పాఠశాలకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల అవసరాలను తీర్చేందుకు ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా విద్యార్థుల శ్రేయస్సు గురించి ఆలోచించి వసతులు కల్పించడం సంతోషకరమని అన్నారు. పాఠశాలలో అవసరమైన టాయిలెట్లు సైతం రాబోయే రోజులలో పూర్తి చేస్తామని అన్నారు. పాఠశాలకు జహీర్ అహ్మద్ పేరు పెట్టారని, కొంత సమయం గడిచిన తర్వాత మన రంగు, కులం, మతం, ఆస్తి ఎవరు గుర్తు పెట్టుకోరని, సమాజంలో మనం చేసిన సేవే శాశ్వతంగా గుర్తుంటుందని కలెక్టర్ తెలిపారు. సమాజం కోసం పనిచేసే వారికి విలువ ఉంటుందని అన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదగడంతో పాటు ఇతరులకు సహాయం చేసే ఆలోచనతో ఉండాలని, మన గ్రామాలను,రాష్ట్రాలను బాగు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని, దాన్ని సాధించేందుకు చేయాల్సిన పనులు క్రమ పద్ధతి ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థి దశలో పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మన స్నేహితులు కూడా బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివితేనే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని కలెక్టర్ అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పాఠశాలలోని లైబ్రరీని పరిశీలించి ఆకర్షణీయంగా, పిల్లలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూస్ కొరకు గతంలో కలెక్టర్ అందించిన లక్షా 50 వేలతో కొనుగోలు చేసిన స్పోర్ట్స్ డ్రెస్, షూస్ ను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. అనంతరం దాతలు కూతుంబాక మధు, కూరాకుల నాగభూషణం ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్య కమిటీ చైర్ పర్సన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## దవాఖానాను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ కళావతి బాయి

**ఖమ్మం నవంబర్ 27, ప్రభాతవార్త:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి వై.ఎస్సా.ఆర్. నగర్ బస్తీ దవాఖానా ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న వైద్య ఆరోగ్య సేవలను పరిశీలించారు ఓ.పి. సేవలు, ఫార్మాసి స్టోర్, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి రోగులకు అసౌకర్యం కలుగకుండా సేవలు అందించాలని కోరారు. అలాగే మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, అసంక్రమణ వ్యాధుల అరికట్టే కార్యక్రమంలను పగడబందిగా నిర్వహించాలని చెప్పారు. వ్యాది నిరోధక టీకాల కార్యక్రమం పరిశీలించి, వాక్సిన్ నిలువలు, కోల్డ్ చైన్ మెయింటైన్ చేస్తూ పిల్లలకు టెక్నికల్ గా ఏ ఇబ్బంది లేకుండా అందించాలని, అందించిన సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్ డేట్ చేయాలని అన్నారు.

# ఆ రిజిస్ట్రేషన్లకు ముత్తాతలు దిగిరావాలి

### కీర్తిశేషుల ఖాతాల్లో నేటికీ సాదాబైనామా కేసులు
### రైతులకీభూములు అమ్మిందెవరు
### దశాబ్ధాల తరబడి హక్కులు లేక రైతుల విలవిల
### రూ.కోట్ల విలువైన ఆస్తులకు ఆర్ఓఆర్‌లు లేవు
### పాత సెంటర్‌లో వెంచర్ సంగతేంది
### అది బతికున్నవాళ్ళే చేశారా
### మాజీ ఆర్‌డిఓ రెండు నాల్కల ధోరణి
### లోతుల్లోకి వెళ్ళిచూస్తే అంతా మాయేనా




**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఆ పెద్దలు అసువులుబాసి బహుశా శతవసంతాలైనా అయిండొచ్చు. ఖచ్చితమైన తేదీలు చెప్పే మనుషులూ లేరు. కానీ ఈ కీర్తిశేషులకు సంబంధించిన వ్యవసాయ భూములను ఎవరో అజ్ఞాతవ్యక్తులు తెగనమ్మేసిన వ్యవహారం ఇప్పుడు ఇక్కడ హాట్‌టాపిక్. ఓ ప్రతిష్ఠాకర కుటుంబానికి చెందినవారెవరో రైతుల్ని నమ్మించిఉండొచ్చనే ఊహాగానాలు సాగుతున్నాయి. కేవలం ఈ విశ్వాసపు పునాదులమీదనే..సదరు బాధిత రైతులు తమకు రెవెన్యూ రికార్డు లేకున్నా "సాదా బైనామాద్వారా" కొనుగోలు చేశారనేది నిర్వివాదాంశం. అంతే కాదు భవిష్యత్తులో ఏదోనాడు ఆ కీలక వ్యక్తి చక్రం తిప్పి తమ చేతుల్లో పట్టాదారు పాస్‌పుస్తకాలు పెట్టించకపోతారా అనేది కూడా ఉండిఉండవచ్చు. లేకపోతే వాళ్ళెందుకు కొంటారు..కొనరు కదా. ఆ సాదా బైనామాల్లో విక్రయదారులెవరనేది మాత్రం మనం చెప్పడం కష్టం. మొత్తానికీ అమ్మకాలు అయ్యాయనేది మాత్రం "ధరణి" చెబుతున్న సాక్ష్యం. ఆ సర్వే నెంబర్లలో "సాదాబైనామా కేసులు పెండింగ్" అనే "స్వర్ణాక్షర వాక్యాలు" తాటికాయంత రికార్డయి ఉన్నాయి. సమస్యల్లా ఏమంటే..నిజానికి ఇవి పట్టాభూములు. ఎవరైనా వీటిని కొనుగోలు చేయవచ్చు.,రెవెన్యూ వారు పక్కా రిజిస్ట్రేషన్ ఇవ్వవచ్చు. కానీ రిజిస్ట్రేషన్ ఎవరు చేయాలి ? పహాణీల్లో ఈ నెంబర్లలో ఎంట్రీలుగా ఉన్న వ్యకు_లు ఈ లోకం విడిచి శతాబ్దాల కాలం అవుతున్నది. ఖచ్చితతేదీ లేదుకాబట్టి పోనీ దశాబ్దాలనే అనుకుందాం. సరే పట్టాదారులు పోయినా వారి వారసులైనా ఉన్నారా అంటే ఇందులోనూ స్పష్టత లేదు. వాళ్ళెక్కడున్నారో అసలు ఎవరో ఎవరికీ తెలియదు. ఒకవేళ ఎక్కడైనా పట్టుకుని తీసుకొచ్చినా.,సదాబైనామా వీళ్ళది కాదు. అందువల్ల ఈ విక్రయాలను వాళ్లు ఆమోదిస్తారనే గ్యారంటీ లేదు. మాకు తెలియకుండా మా ఆస్థుల్ని ఎవరో ఎలా అమ్ముతారు.,మీరెలా కొంటారంటూ బాధిత రైతుల్ని ఒకవేళ ఎదురు ప్రశ్నించినా చేసేదేంలేదు. అసలిదంతా ఎందుకు, నిజంగా వారసులే ఉండిఉంటే ఎప్పుడో తెరమీదకొచ్చేవారు. ఇప్పటిదాకా ఉన్న అనిర్దిష్ట సమాచారం ప్రకారం "ముత్తాతలు-తాతలు-ఆతరువాతి తరం-ఆకింది తరం" ఇలా నాలుగైదు తరాల వారెవరూ లేరనే అనుకోవాలి. ఈ పరిస్థితుల్లో ఈ సాదాబైనామా కేసుల పరిష్కారం ఎలా. ఎవరైతే ఈ విక్రయాలకు సూత్రధారులుగా ఉన్నారో.,వారే ఆ రైతులకు అన్‌రిజిస్టర్డ్ దస్తావేజు ద్వారా దఖలుపరచి ఉండవచ్చు. ఏ మనిషీ శాశ్వతం కాదు. ఒకవేళ ఇంకొన్నాళ్ళ తర్వాత ఈ లావాదేవీలకు సమాధానం చెప్పే దిక్కుకూడా ఆ రైతులకు ఉండకపోవచ్చు. అప్పుడేంటి పరిస్థితి. డబ్బూపోయి శనీపట్టిన చందంగా వాళ్ళలా మోడువారినట్టు ఉండాలి ్సందేనా. రెవెన్యూని అడిగితే పాపం వాళ్ళేమంటారు? "టైటిల్" ఉన్నవారిని తీసుకురండి రిజిస్ట్రేషన్ చేద్దామంటారు. అది అసాధ్యం. జరగదు. ఇంకెలా మరి. ఈ సమస్యకు పరిష్కారం లేనట్టేనా. ఖచ్చితంగా లేదు. అనేకమంది రైతుకుటుంబాలకు సంబంధించిన వ్యవహారమిది. ఇప్పటిదాకా లోపల్లోపల నలిగింది. ఇకపై పదిమందిలోకీ రావడానికి అంతా సిద్ధమవుతున్నది. పదిమందిలోకి వచ్చినా వందమందికి చెప్పుకున్నా ఫలితం శూన్యం. కాకపోతే ఆర్టికల్ 64 లోని లిమిటేషన్ ఏక్ట్-1963 ద్వారా సివిల్‌కోర్టులను ఆశ్రయించి.,తాము 12 ఏళ్ళకు పైగా ఈ భూమిలో ఉన్నందున యాజమాన్యహక్కులిమ్మని మాత్రం కోరవచ్చు. కాగా ఈ సందర్భంగా "సీలింగ్ చట్ట పరిధి-కీలక వ్యక్తులు ఇబ్బందులు పడే పరిస్థితి" అనే అంశం చర్చనీయాంశమైంది. సెక్షన్-53 ఇండియన్ ప్రాపర్టీ ట్రాన్స్ ఫర్ ఏక్ట్ సెక్షన్-53 ప్రకారం ఆస్తులను అమ్మేవ్యక్తులకు ఆ ఆస్తిపై హక్కులు ఉండితీరాలి. అంతే కాదు తనకు ఎంతైతే విక్రయార్హత ఉన్నదో అంతకుమించి అమ్మకూడదు. ఈ రెంటిలో ఏది చేసినా ఆ లావాదేవీ "నల్‌అండ్‌వైడ్" అవుతుంది. ఇక్కడ ఇప్పుడదే జరిగింది. అర్హతలేని వ్యక్తులు తమవి కాని వాటిని ఎదుటివారికి నమ్మించి అమ్మకాలు జరిపారు. పాపం అమాయకులు అవస్థలు పడుతున్నారు.

**పాతసెంటర్ వెంచర్ సంగతేంది :**

ఇదే పరిస్థితుల్లో పాతసెంటర్ లో ఓ వెంచర్ తీసి, హక్కుల్లేని వ్యక్తులు ఇళ్ళస్థలాలను విక్రయిస్తూ కోట్లు గడిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

నిజానికి ఈ భూములకు సంబంధించి అసలైన యజమానులు ఏనాడో కాలగర్భంలో కలిసినట్లు అనుమానాలున్నాయి. మరి ఈమధ్య కాలంలోనే జరిగిన "నాలా కన్వర్షన్లకు" దరఖాస్తు చేసిందెవరు ? అనే ప్రశ్నకు సమాధానం దొరికితే ఇందులో భారీ కుంభకోణమే బయటపడే అవకాశం ఉన్నది. ప్రభాతవార్త ఆదిశగా పురావస్తు తవ్వకాలు సాగిస్తున్నది. దీంతో చాలా విషయాలు ప్రజలకు తెలియవచ్చు.

ఇందులో కొసమెరుపేమంటే గతంలో ఓ ఆర్‌డిఓ ఇదే వెంచర్‌కి సంబంధించి డబుల్‌గేమ్ ఆడారు. తొలుత ఇది చెల్లదని బోర్డు పెట్టి., వారం తిరక్కముందే మాట మార్చారు. చరిత్రంతా రికార్డుల్లో భద్రంగా ఉంటుంది. అది చెరిపేస్తే చెరిగిపోవడమో, లేక కాలగర్భంలో కలిసిపోవడమో ఉండదు.

# పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు

## అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

*ఖమ్మం రూరల్, నవంబర్ 27 ప్రభాత వార్త :*

జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలోని జి.ఆర్.ఆర్. ఇండస్ట్రీ, తల్లంపాడు గ్రామంలోని శ్రీ బాలాజీ, పొన్నెకల్ గ్రామంలోని జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, ఎంత సమయం తీసుకుంటుంది, తేమ పరీక్ష లను అదనపు





కలెక్టర్ తనిఖీ చేసి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 648 మంది రైతుల నుంచి 8 వేల 487 మెట్రిక్ టన్నుల పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా ఉదయం పూట వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేస్తున్నామని అన్నారు. పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని అదనపు కలెక్టర్ రైతులకు తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కల్వకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు కొనుగోలు పత్తి, ఎంతమంది రైతులు, సరాసరి తేమ, సరాసరి ధర చెల్లించింది పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, సిసిఐ ప్రతినిధి అవినాష్, మార్కెట్ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, హిమబిందు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంను మండలంగా పునరుద్ధరించడం పట్ల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం మండలంగా పునరుద్ధరణ చేయడం పట్ల బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. గత ప్రభుత్వం భద్రాచలం మండలాన్ని రద్దుచేసిందని, భద్రాచల పట్టణాన్ని మూడు గ్రామ పంచాయతీలుగా విభజించి అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిపిందని మండిపడ్డారు. కానీ ప్రజాప్రభుత్వం భద్రాచలాన్ని మండలంగాను అట్లానే మూడు పంచాయతీలుగా విభజించినటువంటి భద్రాచలాన్ని ఒకే పంచాయతీగా ఉంచేలా జీవో నెంబర్ 67 నుండి విడుదల చేసిందని అన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రత్నం రమాకాంత్, బోంబోతుల రాజీవ్, అరికెల తిరుపతిరావు, చింతాడి చిట్టిబాబు, భీమవరం వెంకటరెడ్డి, లకావత్ వెంకటేశ్వర్లు, నర్రా రాము, పెద్దినేని శ్రీనివాస్, చేగోండి శ్రీనివాస్, చింతాడి రామకృష్ణ, మామిడి పుల్లారావు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

సారపాక, ప్రభాతవార్త :



హైదరాబాద్ లో డిసెంబర్ 1న పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని బూర్గంపాడు మాల మహానాడు మండల అధ్యక్షుడు తుమ్మల కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మహా పాదయాత్రకు మండలంలో ఉన్న మాలలు కలిసికట్టుగా వచ్చి మాలల ఆత్మాభిమానంను కాపాడారో అలాగే మన మండలంలోని ప్రతీ గ్రామంలో ఉన్న మాలలు వారి కుటుంబంలోని విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులు, అంబేద్కర్ ఆశయాల అభిమానులు అందరూ సభలో పాల్గొనాలని, మాలల సింహగర్జన బహిరంగ సభకు అందరు కలసి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అక్రమ ఫైనాన్స్ వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలి

### జిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయ

ప్రభాతవార్త, చర్ల :

ఏజన్సీ చట్టాలకు విరుద్ధంగా చర్ల మండలంలోని గిరిజనుల అవసరాలను అసరాగా తీసుకొని అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేసారు. భుదవారం మండలంలోని లక్ష్మి కాలనీలో సీనియర్ నాయకుడు యాలం నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఆయన మట్లాడారు. ఏజెన్సీలో చట్ట విరుద్ధంగా అధిక వడ్డీలతో వ్యాపారం కొనసాగిస్తున్న ఆంధ్ర పెట్టుబడిదారుల బృందాలు వ్యాపారస్తులపై ఏజెన్సీ చట్టాల ప్రకారంగా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ఆదివాసి గ్రామాల అమాయక ఆదివాసులకు కొంతమందికి ముందుగానే పెట్టుబడి పెట్టి తరువాత అధిక వడ్డీతో వసూలు చేస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ బృందాలపై పోలీసు మరియు రెవెన్యూ అధికారులు వారిని గుర్తించి ఏజెన్సీ చట్టాల ప్రకారంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలు ఏజెన్సీలో జీరో ఫైనాన్స్ వ్యాపారం నిషేధం అయినప్పటికీ కొందరు ఆంధ్ర పెట్టుబడి దారులు సులభ పద్దతిలో లక్షలు గడిస్తున్నారని అన్నారు. ఈ యొక్క వ్యాపారస్తుల ఆగడాలను అరికట్టకపోతే ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కారం వీరమ్మ కారం రాంబాబు పండా తిరుపతమ్మ ఇర్పా సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తెల్లం సీతమ్మ

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తెల్లం సీతమ్మ నియామకమయ్యారు. ఇందుకు సంబంధించిన నియామక ఆదేశాలు బుధవారం వెల్లువడ్డాయి. ఉపాధ్యక్షుడిగా కణితి సమ్మయ్య ఎంపికవ్వగా, సభ్యులుగా ఉబ్బా బాలకృష్ణ, కట్టం వెంకటరమణ, కంగాల నాగయ్య, కారం శివాజీ, కొడె చంటి, కుర్సం జోహన్‌బాబు, కల్లూరి ఆదినారాయణ, సోడె తిరుపతిరావు, తెల్లం భీమరాజు, భద్రాచలం పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

## సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ ముజాహిద్

బూర్గంపహాడ్ ,నవంబర్ 27,ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీని బుధవారం తహసీల్దార్ ముజాహిద్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా పూర్తిగా డేటా ఎంటర్ చేయాలని, ఇందు కోసం వేగవంతంగా పని చేయాలని అన్నారు. డేటా ఎంట్రీ జరుగుతున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు బెండడి భవాని, భూక్య వెంకటేశ్వర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం

బూర్గంపహాడ్ ,నవంబర్ 27,ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కార్తీక దీప ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా శివ పూజ, పుష్పార్చన, దీప ప్రజ్వలన, లింగాష్టక పారాయణం, నీరాజన మంత్రపుష్పం, అనంతరం ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగవల్లులతో కూడిన లింగాకారం ఆకారంలో మట్టి దీపాలను వెలిగించి స్వామి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయికిరణ్ శర్మ, కళ్యాణ్, అనిల్, విజయ్, యోగానంద రెడ్డి, హనుమంతు, రవి కిరణ్, గోవర్ధన్, ప్రమీల, భవానీ, ఇందు పాల్గొన్నారు.

## వసతిగృహంలో వైద్యశిబిరం

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని ఎంజేపీటీబీసీ బాలికల స్కూల్ నందు బుధవారం హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో డాక్టర్ శివకుమార్ విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, పార్వతి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి

బూర్గంపహాడ్ ,నవంబర్ 27,ప్రభాతవార్త:



బూర్గంపాడు: కేంద్ర పార్టీ పిలుపు మేరకు, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బూర్గంపాడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావానికి మలుపు తిప్పని గొప్ప శుభదినం, తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కేసీఆర్ 29 నవంబర్ 2009న కేసీఆర్ సచ్చుడోతెలంగాణ ఇచ్చుడో అని ఆమరణ దీక్ష అనే కార్యక్రమాన్ని నిర్వహించి, చరిత్రలో నిలిచారని అన్నారు. ఆ చరిత్రాత్మకమైన రోజును గుర్తు చేసుకున్నందుకు ఈనెల నవంబర్ 29న జిల్లా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్ నందు దీక్షా దివస్ కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఈ నెల 29న దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27 :



బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షాదివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆపార్టీ మణుగూరు మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు కోరారు. ఆయన బుధవారం మణుగూరు మండలం కూనవరం గ్రామంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి పంచాయతీ నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు దీక్షాదివస్‌కు తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, మండల కోకన్వీనర్ బొలిశెట్టి నవీన్, అక్కి నర్సింహారావు, ఆవుల నర్సింహారావు, ముద్దంగుల కృష్ణ, ఏనిక ప్రసాద్, కాటబోయిన సుజాత, ఉప్పతల రామారావు, దాట్ల సురేష్, కలగుర శంకర్, హబీబ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

అశ్వాపురం, నవంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ నవంబర్ 29,2009 చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అశ్వాపురం మండల తెరాస పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కేసీఆర్ 2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వ చ్చుడో అనే సంకల్పంతో ఆమరణ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించి చరిత్రలో నిలిచారని అన్నారు. ఆ చరిత్రా త్మకమైన రోజును గుర్తు చేసుకునే ం దుకు రేపు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ భవన్ నందు దీక్షా దివస్ కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఈదర సత్యనారాయణ కందుల కృష్ణార్జునరావు ,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, నేలపట్ల సత్యారాయణరెడ్డి, నక్కన బోయిన పాపారావు, మంచు రామ్మూర్తి, కంసాని సత్యనారాయణ, శివారపు డాక్టర్ బాబు, నజీర్ సోను, ఎస్.కె నయీ మ్ పాల్గొన్నారు.

